AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య
సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 136 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 26-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




భారత్‌తో చర్చలకు సిద్ధం: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్




సుగవాసి బాలసుబ్రహ్మణ్యంకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగన్

### తాట తీస్తాం, భూస్థాపితం చేస్తాం వంటి మాటలతో

# విలువ తగ్గించుకోవద్దు

## రాష్ట్రంలో వ్యవస్థలు దిక్కుమాలిపోయాయి

జగన్ పర్యటనలో పోలీసుల వైఫల్యంపై బొత్స తీవ్ర ఆగ్రహం

ఎస్పీ మాట మార్చడం వెనుక రాజకీయ ఒత్తిళ్లున్నాయని ఆరోపణ

రాష్ట్రంలో రాజకీయాలు పూర్తిగా దిగజారిపోయాయని ఆవేదన



రాష్ట్రంలో వ్యవస్థలు దిక్కుమాలిపోయాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మిగతా 2లో

### వాళ్లు 5 ఏళ్లలో సాధించలేనిది

# మేం ఏడాదిలో సాధించాం!

## కూటమి పాలనకు ఏడాది పూర్తి

అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం

హాజరైన కూటమి పెద్దలు

ఏపీలో గెలిచింది కూటమి కాదు... ప్రజలు అంటూ లోకేశ్ స్పీచ్



జూన్ 4... రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వామ్యం గెలిచిన రోజు... బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర మిగతా 2లో

### కాళేశ్వరంపై బండి సంజయ్

# అసత్య ప్రచారాలు




- మేడిగడ్డ వద్ద కుంగిన పిల్లర్లకు రిపేర్ చేయొచ్చని ఎన్‌డీఎస్ తన నివేదికలో చెప్పిందని.. మేడిగడ్డకు రిపేరు చేయమని కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎందుకు అడగడం లేదని మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రశ్నించారు.
- మేడిగడ్డకు రిపేర్ చేయమని కోరితే ప్రజలు సంతోషించే వాళ్లని.. రిపేర్ చేయకుండా గోదావరి నీళ్లు కిందకు పంపించడమే బండి సంజయ్ ఉద్దేశమా? అని ప్రశ్నించారు. మిగతా 2లో

### ఆదివాసీలపై

# దాడి అమానుషం

గిరిజన బిడ్డలపై అమానుషం: 'ఎక్స్'లో కేటీఆర్ సంచల ట్వీట్

పేదలన్న ప్రేమ లేదు.. ఆడబిడ్డలన్న ఇంగితంలేదు

హైదరాబాద్ మీదికే కాదు.. అడవిపైకీ బుల్డోజర్లు

'హైదరాబాద్ మీదకే కాదు.. అడవి మీదకూ బుల్డోజర్లు' ఈ ప్రభుత్వం పంపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో విమర్శించారు.



'హైదరాబాద్ మీదకే కాదు.. అడవి మీదకూ బుల్డోజర్లు' ఈ ప్రభుత్వం పంపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో విమర్శించారు. పేదలు అన్న ప్రేమ లేదని.. ఆడబిడ్డలు అన్న ఇంగితం లేదని విమర్శించారు. పోడు భూముల్లో వ్యవసాయం చేసి పొట్టపోసుకుంటున్న ఆదివాసీలపై దాడి అమానుషమని పేర్కొన్నారు. మిగతా 2లో

తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్ రూపకల్పనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ

రూపకల్పన, ప్రణాళికల తయారీకి జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో త్వరలో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

నాలెడ్జ్ పార్ట్‌నర్లుగా నీతి అయోగ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్

'బనకచర్ల'పై చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం చేయాలని తీర్మానించిన మంత్రివర్గం

కాళేశ్వరం కమిషన్‌కు అప్పటి కేబినెట్ భేటీల మినిట్స్ ఇవ్వాలని నిర్ణయం

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది.

అన్ని కలెక్టరేట్ లలో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

ప్రభుత్వం అత్యంత వేగంగా అమలు చేసిన రైతుభరోసా విషయంలోనూ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది.

ఈ భేటీలో ఇటీవల మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్ తో పాటు మిగతా కేబినెట్ మంత్రులు హాజరయ్యారు.

### అన్ని జిల్లా కలెక్టరేట్లలో వాటి


# ఏర్పాటుకు డెసిషన్!

**2047కి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ.. ఇదీ మా 'విజన్'**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సుదీర్ఘ భేటీ**

**విజన్ రూపకల్పనలో అన్ని ప్రభుత్వ శాఖలకు భాగస్వామ్యం**

**ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ అలైన్‌మెంట్‌కు ఓకే**




తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. అన్ని కలెక్టరేట్ లలో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే ప్రభుత్వం అత్యంత వేగంగా అమలు చేసిన రైతుభరోసా విషయంలోనూ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. మిగతా 2లో

### ప్రతిపక్షాన్ని చులకన చేస్తే

# ప్రజలు సహించరు




- ప్రధాని మోదీకి కాంగ్రెస్ చీఫ్ ఖర్గే హితవు
- ప్రతిపక్ష పార్టీలను అల్పంగా భావిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వైఖరిని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తప్పుబట్టారు.
- పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఏర్పాటైన అఖిలపక్ష భేటీకి రెండు సందర్భాల్లోనూ ప్రధాని మోదీ రాకపోవడం ప్రతిపక్షాలంటే ఆయనకున్న గౌరవం ఏపాటిదో తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

# ఒబామాకు చర్చించడం రాదు.


"ఇరాన్‌తో చర్చలు జరిపే సామర్థ్యం ఆయనకు లేదు.



"ఇరాన్‌తో చర్చలు జరిపే సామర్థ్యం ఆయనకు లేదు. అందుకే ఆయన యుద్ధానికి వెళ్లే అవకాశం ఉంది" మిగతా 2లో

# ఇరాన్‌తో సుదీర్ఘ యుద్ధం ఉండదు


ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం, అమెరికా రణరంగంలోకి దిగడంతో పశ్చిమాసియా రగులుతోంది.



ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం, అమెరికా రణరంగంలోకి దిగడంతో పశ్చిమాసియా రగులుతోంది. ఈ ఉద్రిక్తతల వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. మిగతా 2లో

# 350కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా

కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది.



కీవ్: కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో..కీవ్‌పై 350కి పైగా డ్రోన్లు, 11 క్షిపణులతో మిగతా 2లో

### బీజేపీని ఢీకొనే దమ్ము

# మా పార్టీకి మాత్రమే ఉంది




- హామీల అమలులో కూటమిద సర్కార్ విఫలమైందన్న షర్మిల
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్య
- రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్న షర్మిల

కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మిగతా 2లో

ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిలో పెడుతున్నారు

రాష్ట్రానికి మోదీ పూర్తి అండగా నిలుస్తున్నారని వ్యాఖ్య

ఏడాది కాలంలో రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి

కూటమి అధికారంలోకి రాకపోయి ఉంటే... ఏపీ ఏమైపోయేదో ఆలోచించడానికే భయం వేస్తోంది: పవన్ కల్యాణ్

వైసీపీ నేతలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు.

### పిచ్చి వేశాలు వేస్తే..

# తొక్కిపట్టి నార తీస్తాం

**గత వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు**

**అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

వైసీపీ నేతలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలే ఇప్పుడూ చేస్తున్నారని మండిపడ్డారు. గొంతులు కోస్తామనే బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు మిగతా 2లో



### వీడియోపై

## అనుమానాలు నివృత్తి చేయాలి'




- ఆ సంఘటనకు ముందూ వెనుకా ఏం జరిగిందో ప్రజలకు తెలియాలి
- వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి డిమాండ్
- కార్లో ఉన్న వారందరి మీదా కేసు పెట్టడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం మిగతా 2లో

## ఒబామాకు చర్చించడం రాదు.

2011లో నాటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామాను ఉద్దేశిస్తూ డొనాల్డ్ ట్రంప్ అన్న మాటలివి.కట్ చేస్తే.. సరిగ్గ 14ఏళ్ల తర్వాత ఇరాన్ పై బాంబులతో ట్రంప్ విరుచుకుపడ్డారు. పశ్చిమాసియా రణరంగంలోకి అగ్రరాజ్యం నేరుగా అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ట్రంప్ గతంలో చెప్పిన మాటలకు.. ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా విరుద్ధంగా ఉండటంతో ఆయన పాత పోస్టులు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి.2011 నవంబరులో ట్రంప్ ఓ పోస్ట్ చేశారు. "ఎన్నికల్లో గెలవడం కోసమే ఒబామా ఇరాన్‌తో యుద్ధాన్ని ప్రారంభిస్తారు" అని అందులో రాసుకొచ్చారు. అదే ఏడాది ఆయన మాట్లాడిన ఓ వీడియో కూడా బయటకొచ్చింది. "ఇరాన్‌తో చర్చలు జరిపే సామర్థ్యం ఒబామాకు లేదు. ఆయన ఓ బలహీన, అసమర్థ అధ్యక్షుడు" అని నాడు ట్రంప్ విమర్శించారు. ఇక, 2013లోనూ ఇదేతరహా ఆరోపణలు చేశారు. "ఇరాన్‌పై ఒబామా దాడి చేస్తారని నేను ఏనాడో అంచనా వేశా. ఆయనకు చర్చించడం రాదు" అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

## ఇరాన్‌తో సుదీర్ఘ యుద్ధం ఉండదు

టెహ్రాన్‌తో సుదీర్ఘ యుద్ధం ఉండబోదని అన్నారు. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో తాము చేపట్టిన దాడుల్లో లక్ష్యాలకు చేరుకున్నట్లు వెల్లడించారు.ఇరాన్ పై బాంబు దాడులు చేసిన అనంతరం నెతన్యాహు మీడియాతో మాట్లాడారు. "టెహ్రాన్‌కు చెందిన ఫోర్డో అణుకేంద్రాన్ని అమెరికా తీవ్రంగా ధ్వంసం చేసింది. అణ్వాయుధ కార్యక్రమంలో ఇరాన్‌ను వెనక్కి నెట్టాం. ముప్పును తొలగించుకున్నాం. లక్ష్యాలను సాధించడానికి అవసరానికి మించి మా చర్యలను కొనసాగించబోం. మా టార్గెట్లను చేరుకుంటే ఆపరేషన్ పూర్తయినట్లే. అప్పుడు యుద్ధం కూడా ఆగుతుంది. ప్రస్తుత ఇరాన్ పాలకులు మమ్మల్ని తుడిచిపెట్టాలని చూశారు. అందుకే ఈ ఆపరేషన్ చేపట్టాల్సి వచ్చింది. ఇందులో ప్రధానంగా మా అస్తిత్వానికి పొంచి ఉన్న రెండు ముప్పులను తొలగించుకున్నాం. ఒకటి అణ్వాయుధాలు.. రెండు బాలిస్టిక్ క్షిపణులు. ఈ లక్ష్యాలను సాధించే దిశగా మేం ఒక్కో అడుగు వేస్తూ ముందుకుసాగుతున్నాం.

## 350కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా

విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు.ఈ దాడిలో 10మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా.. అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసం అయినట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారు..వారిని బయటకు తీసుకువచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని.. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు.కీవ్‌పై చేసిన దాడిలో రష్యన్ దళాలు ఉత్తర కొరియాకు చెందిన ఆయుధాలను ప్రయోగించాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆరోపించారు. ఇదే విధంగా కిమ్ మాస్కోకు ఆయుధాలను, సైన్యాన్ని పంపిస్తే యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలని తమ డిమాండ్‌ను సోమవారం యూకే పర్యటనకు వెళ్లిన తమ దేశ రక్షణ మంత్రి మరోసారి ప్రపంచ దేశాలకు వినిపించనున్నారని పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై బండి సంజయ్ అసత్య ప్రచారాలు

మేడిగడ్డ వద్ద కుంగిన పిల్లర్లకు రిపేర్ చేయొచ్చని ఎన్‌డీఎస్ఏ తన నివేదికలో చెప్పిందని.. మేడిగడ్డకు రిపేరు చేయమని కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎందుకు అడగడం లేదని మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రశ్నించారు.తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డకు రిపేర్ చేయమని కోరితే ప్రజలు సంతోషించే వాళ్లని.. రిపేర్ చేయకుండా గోదావరి నీళ్లు కిందకు పంపించడమే బండి సంజయ్ ఉద్దేశమా? అని ప్రశ్నించారు. సంజయ్ కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందా ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తున్నదా అనే అనుమానం వస్తున్నదన్నారు. దేశంలో ఎన్ని పెద్ద ప్రాజెక్టులు ఉన్నా.. వాటికంటే తక్కువ ఖర్చు ఈ ప్రాజెక్టుకు చేశామని వెల్లడించారు. లక్ష కోట్ల కన్నా తక్కువ ఖర్చు అయిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఎలా అంటారని ప్రశ్నించారు.రేవంత్ హయాంలో ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిందని, సుంకిశాల దెబ్బతిన్నదని, వట్టెం మునిగిపోయిందని, పెద్ద వాగు కొట్టుకుపోయిందని.. అయినా బీజేపీ ఎందుకు విచారణ కోరడం లేదని నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ మైత్రి బంధం బలపడ్డదని.. అందుకే రేవంత్ ప్రభుత్వ తప్పిదాలను బీజేపీ ప్రశ్నించడం లేదని ఆరోపించారు.

## ప్రతిపక్షాన్ని చులకన చేస్తే ప్రజలు సహించరు

రాయిచూర్: ప్రతిపక్ష పార్టీలను అల్పంగా భావిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వైఖరిని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తప్పుబట్టారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఏర్పాటైన అఖిలపక్ష భేటీకి రెండు సందర్భాల్లోనూ ప్రధాని మోదీ రాకపోవడం ప్రతిపక్షాలంటే ఆయనకున్న గౌరవం ఏపాటిదో తెలుస్తోందని వ్యాఖ్యానించారు. అఖిలపక్ష భేటీకి దేశవ్యాప్తంగా ఉన్న నాయకులంతా రాగా, ప్రధాని మోదీ ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. బదులుగా బిహార్‌లో ఎన్నికల ప్రచార ర్యాలీకి వెళ్లారని ఎత్తి చూపారు. ఇలాంటి వైఖరిని ప్రజలు హర్షించరని, ముఖ్యంగా దేశ యువత సహించబోదని ఆయన హెచ్చరించారు. దేశం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటకలోని రాయిచూర్‌లో సోమవారం జరిగిన బహిరంగం సభలో ఖర్గే ప్రసంగించారు. 'కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టన బెట్టుకున్నారు.

## వీడియోపై అనుమానాలు నివృత్తి చేయాలి'

తాడేపల్లి: న్యాయస్థానాల తీర్పులను ఉల్లంఘించి మరీ పోలీసులు కేసులు పెడుతున్నారని, ఈ సాంప్రదాయం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ సత్తెనపల్లి పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న సింగయ్య ఉదంతంపై పోలీసులు చెబుతున్న వీడియోపై ప్రజల్లో అనేక అనుమానాలున్నాయన్నారు. ఆ వీడియోను ఏఐ టెక్నాలజీ ద్వారా తయారు చేయబడిందని ప్రచారం జరుగుతోందని, ఈ అంశాన్ని పోలీసులు ఎందుకు పరిగణలోకి తీసుకోలేదో అర్థం కావడం లేదన్నారు. పోలీసులు ప్రాతిపదికగా తీసుకున్న వీడియోకి ముందు 5 నిమిషాలు, తర్వాత 5 నిమిషాల వీడియోలు రిలీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 'వైఎస్ జగన్ వాహనాన్ని నడిపింది కూడా ప్రభుత్వం ఉద్యోగంలో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్. అనేక ఏళ్లుగా ఆయన కార్లు నడపడంలో మంచి అనుభవం ఉన్న వ్యక్తి. పోలీస్ విచారణలో తన కారు కింద వ్యక్తి పడిపోయినట్టు కూడా తెలియదని చెప్పాడు. ఒకవేళ నిజంగా ప్రమాదం జరిగిందని అనుకున్నా దానికి డ్రైవర్ పై బెయిలబుల్ సెక్షన్ కింద కేసు పెట్టి నోటీసులివ్వాలి. కారులో ఉన్నవారందరికీ తెలిసి కూడా నేరం చేసినట్టు పోలీసులు నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు పెట్టారు. కారులో ఉన్నవారందరి మీదా కేసు పెట్టడం పూర్తిగా కక్షపూరితం' అని మనోహర్‌రెడ్డి తెలిపారు.

## బీజేపీని ఢీకొనే దమ్ము మా పార్టీకి మాత్రమే ఉంది

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె ఆరోపించారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న అనంతరం, ఈ మేరకు తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రశ్నించే ధైర్యం కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల పేర్కొన్నారు. "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందింది.

### సుగవాసి బాలసుబ్రహ్మణ్యంకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగన్

రాయలసీమ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ అధినేత జగన్ సమక్షంలో ఆయన వైసీపీ కండువా కప్పుకున్నారు. రాజంపేట టీడీపీలో తనకు ఎదురవుతున్న అవమానాల కారణంగానే పార్టీని వీడి, వైఎస్ జగన్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు బాలసుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా తెలిపారు.సుగవాసి పాలకొండ్రాయుడి రాజకీయ వారసుడిగా 1995లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన బాలసుబ్రహ్మణ్యం, రాయచోటి జడ్పీటీసీ సభ్యుడిగా విజయం సాధించారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి కడప జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2001లో మరోసారి రాయచోటి జడ్పీటీసీగా ఎన్నికయ్యారు. 2012లో జరిగిన రాయచోటి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఇటీవల జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట శాసనసభ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి ఓటమి చవిచూశారు. టీడీపీలో తనకు జరుగుతున్న అవమానాలను భరించలేకే ఆయన వైసీపీలో చేరినట్లు తెలిపారు.

## భారత్‌తో చర్చలకు సిద్ధం: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు.సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్మూకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది.పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబీఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం.గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది.పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది.

# అన్ని జిల్లా కలెక్టరేట్లలో వాటి ఏర్పాటుకు డెసిషన్!

తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవాలు జరపాలని కేబినెట్ నిర్ణయించింది. అన్ని మండల కేంద్రాల్లో ఈ రైతుభరోసా విజయోత్సవాలు నిర్వహించేలా కేబినెట్ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ భేటీలో ఇటీవల మంత్రులుగా భాధ్యతలు స్వీకరించించిన వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్ తో పాటు మిగతా కేబినెట్ మంత్రులు హాజరయ్యారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ సెంటర్లో కేబినెట్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.తెలంగాణలో వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేయాలన్న ఆలోచన మేరకు రికార్డు సమయం 9 రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు విడుదల చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం పండుగ వాతావరణంలో "రైతు నేస్తం" కార్యక్రమం నిర్వహించనుంది.రైతు భరోసా విడుదలకు తొలిరోజున ఏవిధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది రైతుల సమక్షంలో ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిందో.. చివరి చెల్లింపు సందర్భం రోజున కూడా రాష్ట్ర సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించింది.వచ్చే నవంబర్ 9 వ తేదీలోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి.చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కి.మీ పొడవున్న రీజినల్ రింగ్ రోడ్డు కు ఆమోదం.గోదావరి నదీ జలాల హక్కుల విషయంలో తెలంగాణ చుక్క నీరు కూడా వదులుకోవడానికి సిద్ధంగా లేదు. గోదావరి జలాలు, అలాగే బనకచర్ల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడుకోవడానికి చట్ట, న్యాయ పరమైన పోరాటం కొనసాగించాలి. బనకచర్లను అడ్డుకునే విషయంలో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ముందు చేసిన వాదనల వివరాలను జూలై మొదటి వారంలో ప్రజాప్రతినిధులు అందరికీ వివరించాలి.విభజన చట్టంలో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న అంశాలపై సత్వరం ఉన్నతస్థాయి కమిటీలో చర్చించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లేఖ రాయాలని కేబినెట్ తీర్మానించింది.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి న్యాయ విచారణ కమిషన్ కోరిన మేరకు నిర్దేశించిన గడువులోగా పూర్తి వివరాలను అందజేయాలని ఆదేశించింది.2036 ఒలింపిక్స్ లక్ష్యంగా రాష్ట్రంలో క్రీడాభివృద్ధి, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వివిధ ప్రోత్సాహకాలతో రూపొందించిన స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం తెలిపింది.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశం నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలన్న లక్ష్యంతో రూపొందించిన విజన్ 2047కు ఆమోదం తెలిపింది.రాష్టంలో క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధి పరచాలని సంకల్పించిన నేపథ్యంలో ప్రముఖ ఆంకాలజిస్ట్ పద్మశ్రీ డాక్టర్ నోరి దత్తాత్రేయుడుని ప్రభుత్వ సలహాదారుగా నియమించడానికి ఆమోదం తెలిపింది.సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం, జిన్నారంలను మున్సిపాలిటీలుగా, ఇస్నాపూర్ మున్సిపాలిటీ అప్‌గ్రేడేషన్‌కు ఆమోదం తెలిపింది.శాతవాహన యూనివర్సిటీలో 60 సీట్ల చొప్పున ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల ప్రారంభం. మహబూబ్‌నగర్‌లో ఈ విద్యా సంవత్సరం నుంచి ట్రిపుల్ ఐటీకి శ్రీకారం, హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ సీట్ల పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.మంత్రిమండలిలో తీసుకున్న నిర్ణయాల అమలు, పురోగతిపై ఇకనుంచి ప్రతి త్రైమాసికంలో ఒకసారి సమీక్షించాలని తీర్మానించింది.రైతులకు అండగా రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు మంత్రివర్గ సభ్యులు రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానం చేసింది.'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ' డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని నిర్ణయించింది. ఈ మేరకు విజన్ రూపకల్పన, ప్రణాళికల తయారీకి వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, నిపుణులతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయనుంది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు ఈ విజన్ డాక్యుమెంట్‌లో ఉండనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3.40 గంటల నుంచి రాత్రి 9.20 గంటల వరకు సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర కేబినెట్.. పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

మహిళలు, రైతులు, యువత సంక్షేమానికి ప్రాధాన్యం

విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని శాఖలు, అన్ని విభాగాలు భాగస్వామ్యం పంచుకునేలా చూడాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆశిస్తున్న వృద్ధి లక్ష్యంగా ఎంచుకునే కార్యక్రమాలు, చేపట్టాల్సిన కార్యాచరణను విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరుస్తారు. విజన్ డాక్యుమెంట్ తయారీకి నీతి అయోగ్‌తో పాటు, ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ వంటి సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి నాలెడ్జ్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. కేంద్రం ప్రకటించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు మహిళలు, రైతులు, యువకుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పదో వంతు సంపదను అందించే రాష్ట్రంగా తెలంగాణ వృద్ధి సాధించాలనే భారీ లక్ష్యంతో ఈ విజన్‌కు రూపకల్పన చేయాలని అధికారులకు కేబినెట్ దిశా నిర్దేశం చేసింది.

# పిచ్చి వేశాలు వేస్తే.. తొక్కిపట్టి నార తీస్తాం

భయపడేది లేదని అన్నారు. అవన్నీ సినిమాల్లోనే బాగుంటాయని ఎద్దేవా చేశారు. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదు.మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం" అని పవన్ హెచ్చరించారు.అంతేకాదు.. వైసీపీకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు.. కానీ ప్రతిపక్ష హోదా కావాలని గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదనే రోజురోజుకూ దిగజారి వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు. ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యంతోనే తాము సైలెంట్ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్నాం. మా మౌనాన్ని చేతగాని తనంగా చూడొద్దు. మరోసారి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తే చట్టపరంగా కఠిన శిక్షలు తీసుకుంటామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారుకూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్ర శ్రేయస్సే తన ప్రథమ ప్రాధాన్యమని, 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం విధ్వంసకర పాలన సాగించిందని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' అనే కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు అనేక కష్టనష్టాలకు గురయ్యారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో అధికారులు కూడా భయంతో విధులు నిర్వర్తించాల్సి వచ్చిందని, చివరికి నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని సైతం పలు రకాలుగా వేధించారని ఆయన గుర్తుచేశారు. "వైసీపీ పాలన చూసిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌కు అసలు భవిష్యత్తు ఉంటుందా అనే సందేహం కలిగింది. ఒకవేళ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయి ఉంటే రాష్ట్ర పరిస్థితి ఏమై ఉండేదో ఊహించడానికే భయంగా ఉంది. మాతో పాటు మా కుటుంబ సభ్యులను కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు" అని పవన్ కల్యాణ్ అన్నారు.ప్రజలకు సుపరిపాలన అందించాలనే ఏకైక లక్ష్యంతో తామందరం కూటమిగా ఏర్పడి ముందుకు వచ్చామని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటాన్ని ప్రజలు గుర్తించి, ఎన్నికల్లో అఖండ మెజారిటీతో ఆశీర్వదించారని తెలిపారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పకూలిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పవన్ కొనియాడారు. "ఈ ఏడాది కాలంలోనే రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించగలిగాం. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది. మేము గ్రామపంచాయతీలకు కేటాయించే నిధులను గణనీయంగా పెంచాం. 'పల్లెపండగ' కార్యక్రమం ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధికి బాటలు వేశాం" అని ఆయన వివరించారు.అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతలు సాగించిన అరాచకాలను, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఇంకా కొనసాగిస్తున్నారని పవన్ మండిపడ్డారు. "గొంతులు కోస్తామంటూ బెదిరింపులకు పాల్పడితే, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదు. వైసీపీకి కనీసం ప్రతిపక్షానికి అవసరమైన సంఖ్యా బలం కూడా లేదు. అయినా వారి వైఖరిలో ఎలాంటి మార్పు రావడం లేదు" అని ఆయన విమర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. "మేము చట్టానికి లోబడి వ్యవహరించాలి కాబట్టి సంయమనంతో ఉంటున్నాం. ఎన్నో అవమానాలు, దెబ్బలు తిని ఈ స్థాయికి చేరుకున్నాం. ఎవరైనా పిచ్చివేషాలు వేసి, ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలని చూస్తే ఉపేక్షించేది లేదు. అలాంటి వారిని తొక్కి నారతీస్తాం" అని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు.

# ఆదివాసీలపై దాడి అమానుషం

420 హామీలను అమలు చేయలేక.. ఇవ్వని హామీలు హైడ్రా, మూసా ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లు కూల్చడం.. రోడ్ల విస్తరణ, పరిశ్రమలకు భూసేకరణ పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల పొలాల్లోకి, ఇండ్ల మీదకు బుల్డోజర్లు పంపడం ఇదే ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. పట్నం, పల్లెలు దాటి ఇప్పుడు అడవులు, ఆదివాసీల మీద పడ్డారని ఆరోపించారు. ప్రశ్నిస్తే, ఎదిరిస్తే, నిలదీస్తే నిర్దాక్షిణ్యంగా కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారని పేర్కొన్నారు.'పేదలన్న ప్రేమలేదు.. ఆడబిడ్డలన్న ఇంగితంలేదు.. అందుకే రేవంత్ సర్కారు పోడు భూములు సాగు చేసి పొట్టపోసుకుంటున్న ఆదివాసీ బిడ్డలపై దాడులకు దిగింది. ఆడబిడ్డలను వివస్త్రలను చేసి కొట్టించింది' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. హైదరాబాద్ మీదికే కాదు.. అడవులపైకీ బుల్డోజర్లు పంపడం సిగ్గుచేటని సోమవారం ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 420 హామీలు అమలు చేయ డం చేతగాక, హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరిట రాష్ట్ర రాజధానిలో పేదల ఇండ్లు కూల్చడమే పనిగా పెట్టుకున్నదని దెప్పిపొడిచారు.రోడ్ల విస్తరణ, పరిశ్రమలకు భూ సేకరణ పేరిట లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల పొలాలు, ఇండ్లమీదికి బుల్డోజర్లను పంపి పైశాచికానందం పొందుతున్నదని ధ్వజమెత్తారు. ప్రశ్నిస్తే, ఎదిరిస్తే, నిలదీస్తే నిర్దాక్షిణ్యంగా కేసులు నమోదు చేస్తూ దుర్మార్గాలకు ఒడిగడుతున్నదని విమర్శించారు. 420 హామీలను పక్కకు పెట్టి కూల్చే, కాల్చే పథకాలను ముందుకు తెచ్చిందని ఎద్దేవాచేశారు.

పై కప్పు నిర్మించలేనివారు కాళేశ్వరంపై విమర్శలా?

హైదరాబాద్‌లో రూ.430 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వేస్టేషన్, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ పైకప్పులే బీజేపీ ఇంజినీరింగ్ అద్భుతాలకు నిదర్శనమని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీజేపీ మార్క్ అభివృద్ధిని బహిర్గతం చేసేందుకు ఒక్క సాధారణ వర్షం చాలని దెప్పిపొడిచారు. నిరుడు ఢిల్లీలో కూలిపోయిన ఎయిర్‌పోర్ట్ స్లాబ్, ఇటీవల వర్షానికి అతలాకుతలమైన చర్లపల్లి రైల్వేస్టేషన్ ఫొటోలను పోస్ట్‌కు జతచేశారు. వాళ్లు నిర్మించిన పైకప్పుల గొప్పతనం గురించి చెప్పుకొనేందుకు సిగ్గుపడుతున్న బీజేపీ నాయకులు.. కాళేశ్వరంపై ఇష్టారీతిన మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. అయినా బీజేపీ తెచ్చిన షేప్ షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ పరిశీలిస్తుందోనని తాను ఆశ్చర్యపోతున్నానని పేర్కొన్నారు.

# తాట తీస్తాం, భూస్థాపితం చేస్తాం వంటి మాటలతో విలువ తగ్గించుకోవద్దు

తీవ్ర విమర్శలు చేశారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కారు ఢీకొని సింగయ్య మృతి చెందిన ఘటనపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు. జగన్ పర్యటనలో పోలీసుల వైఫల్య కనిపించిందన్నారు. మాజీ సీఎం అని కూడా చూడకుండా సరైన భద్రత కల్పించలేదని ఆరోపించారు. సింగయ్య మృతిపై టీడీపీ నేతల చెప్పిన ప్రకారం పోలీసులు విచారణ జరుపుతున్నారన్నారు.తొలుత జగన్ వాహనం ఢీకొట్టలేదని ఎస్పీ తెలిపారని, ఆ తర్వాత మాట మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ భద్రత ఇబ్బందులు పడ్డారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దిక్కులమాలిన, దిగజారిపోయిన పాలన సాగుతోందని బొత్స తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రంలో రాజకీయాలు పూర్తిగా దిగజారిపోయాయని, పరిస్థితులు అత్యంత దయనీయంగా మారాయని వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్ పర్యటనలో జరిగిన ప్రమాదం విషయంలో పోలీసుల వైఖరి, ఆ తర్వాతి పరిణామాలు చూస్తుంటే ప్రభుత్వ తీరు స్పష్టమవుతోందన్నారు.ప్రమాదం జగన్ వాహనం వల్ల కాకుండా వేరే వాహనం వల్ల జరిగిందని తొలుత జిల్లా ఎస్పీయే స్వయంగా చెప్పారని, అయితే ఆ తర్వాత మాట మార్చడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనేది స్పష్టంగా తెలుస్తోందని బొత్స ఆరోపించారు. "ప్రమాదానికి కారణమైన వారిని పిలిచి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించిన అధికారులు, మళ్లీ ఎందుకు మాట మార్చారు? చంద్రబాబు తత్వం చూశాక రాజకీయాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేత పర్యటనకు అనుమతి ఇచ్చినప్పుడు రోప్ పార్టీ ఏమైందని, పోలీసు వ్యవస్థ ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. కేవలం కక్ష సాధింపు, దుర్మార్గమైన ఆలోచనలతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.యోగా దినోత్సవం పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి వ్యక్తిగత ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని బొత్స నిలదీశారు. "పీ4 అంటే కేవలం పబ్లిసిటీ మాత్రమేనా? యోగా డే కోసం చేసిన ఖర్చుతో విశాఖకు ఏం మేలు జరిగిందో చెప్పగలరా?" అని ప్రశ్నించారు. యోగా దినోత్సవం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ కారు ప్రమాదాన్ని తెరపైకి తెచ్చారని ఆయన దుయ్యబట్టారు. యోగాంధ్ర గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూడా ఒక బోగస్ అని, లెక్కల్లో తేడాలున్నాయని ఆయన ఆరోపించారు. యువత చేస్తున్న ఆందోళనలపై లాఠీఛార్జ్ చేయడం దుర్మార్గమని, ఇచ్చిన హామీలను మెడలు వంచైనా అమలు చేయిస్తామని బొత్స స్పష్టం చేశారు. "తాట తీస్తాం, భూస్థాపితం చేస్తాం వంటి మాటలతో విలువ తగ్గించుకోవద్దని సూచిస్తున్నాను. ప్రజానాయకుడు బయటకు వచ్చినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వస్తే బందోబస్తు ఏర్పాటు చేయడం పోలీసుల బాధ్యత కాదా?" అని ఆయన అన్నారు. గాయపడిన వ్యక్తిని ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలించకుండా ఎస్పై అడ్డుకున్నది వాస్తవం కాదా అని కూడా ప్రశ్నించారు.

# వాళ్లు 5 ఏళ్లలో సాధించలేనిది మేం ఏడాదిలో సాధించాం!

విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలనకు ఏడాది నిండిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసందించారు. అందరూ కూటమి గెలిచింది, టీడీపీ గెలిచింది, జనసేన గెలిచింది, బీజేపీ గెలిచింది అంటున్నారు... గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు అని స్పష్టం చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్.. 175కి 164 స్థానాలులతో ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు... చరిత్రను తిరగరాశారు... ఇది ప్రజా విజయం అని లోకేశ్ అన్నారు.

చేయాల్సింది చాలా ఉంది!

వాళ్లు ఐదేళ్లలో సాధించలేనిది మనం ఏడాదిలో సాధించాం. అన్ని సమస్యలు పరిష్కరించేసాం అని నేను చెప్పడం లేదు. ఇంకా చెయ్యాల్సింది ఎంతో ఉంది. గత ప్రభుత్వానికి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. మన చంద్రన్న కేవలం ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచారు. దేశంలో ఏ రాష్ట్రము 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. దివ్యాంగులకు 6 వేలు, పూర్తిగా బెడ్ కే పరిమితం అయితే 15 వేలు ఇస్తున్నాం. 67,27,164 మంది విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేసాం. 8745 కోట్లు తల్లుల ఖాతాల్లో వేసాం. మొదటి తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం లో చేరే విద్యార్థులకు త్వరలోనే పథకాన్ని అమలు చేస్తాం.

అరాచకపాలనపై తిరుగుబాటు... ప్రజలకు స్వేచ్ఛ

ఐదేళ్లు అరాచక పాలన సాగింది. ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, కేసులు, అరెస్టులు. విధ్వంస పాలన పై ప్రజలు తిరగబడి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారు. సుపరిపాలనలో మనం తొలి అడుగు వేసాం. ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వారు ప్రజా ప్రభుత్వం ఏడాదిలో ఏం సాధించింది అని అడుగుతున్నారు. నేను వారికి సూటిగా సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ప్రశాంతత వచ్చింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజల మొఖంలో చిరునవ్వు వచ్చింది. ప్రజా సంఘాలకు ప్రశ్నించే హక్కు వచ్చింది. నియంత పాలన నుండి ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది.

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్

గత ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చే అన్న క్యాంటిన్లు మూసేసారు. ప్రజా ప్రభుత్వం 203 అన్న క్యాంటిన్లు తిరిగి ప్రారంభించింది. దీపం పథకం ద్వారా కోటి సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందజేశాం. గత ప్రభుత్వం ఒక్క డిఎస్సి పోస్టు కూడా భర్తీ చెయ్యలేదు. ప్రజా ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తూ మెగా డిఎస్సి నిర్వహిస్తున్నాం. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15న మహిళలకు ఫ్రీగా బస్సు ప్రయాణం అమలుచేస్తాం. గత పాలకులు ప్రజల ఆస్తులు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తే దానిని మన ప్రజా ప్రభుత్వం రద్దు చేసింది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేస్తే మన ప్రజా ప్రభుత్వం చెత్త పన్ను ఎత్తేసింది.

పేదరికంలేని సమాజం బాబు లక్ష్యం

పేదరికం లేని సమాజం చూడాలనేది చంద్రబాబు గారి లక్ష్యం. పీ4 కాన్సెప్ట్ తీసుకొచ్చారు. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వడమే పీ4. బంగారు కుటుంబాలకు చేయూత అందిస్తున్న మార్గదర్శులకు నా ధన్యవాదాలు. పవనన్న ఆధ్వర్యంలో పంచాయతీలకు స్వాతంత్ర్యం వచ్చింది. పంచాయితీలకు వెయ్యి కోట్లు నిధులు విడుదల చేసాం. రైతుల నుండి 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం, 13,600 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో పెట్టిన 1700 కోట్ల బకాయిలు కూడా మనమే తీర్చాము. పొగాకు, మిర్చి, కోకో రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటుంది ప్రజా ప్రభుత్వం. డబుల్ ఇంజిన్ సర్కార్ మన పవర్. ప్రధాని నరేంద్ర మోదీ గారు రాష్ట్రం అడిగిన ప్రతి కోరిక తీరుస్తున్నారు.

అఖండ భూమి

గురువారం 26-06-2025

# పట్టాలు ఇచ్చిన పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలి

సిపిఎం రాష్ట్ర నాయకురాలు అనురాధా డిమాండ్...

**భువనగిరి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని 700 సర్వే నెంబర్లో 105 మంది నిరుపేదలకు ఇండ్ల పట్టాలనుసిపిఎం పోరాట ఫలితంగా పట్టాలను పంపిణీ చేసినట్లు సిపిఎం రాష్ట్ర నాయకురాలు బట్టుపల్లి అనురాధ గుర్తు చేశారు. బుధవారం నాడు పేదల ఇంటి స్థలాలను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, ఉద్యోగాలు వస్తాయని గంపెడాశతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమిస్తే, రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు గడిచిన నిరుపేద కుటుంబాలకు తీరని నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మి ఓటేసిన ప్రజలకు నిరాశ కల్పించడంతో విరక్తి చెందినవారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓట్లేసి గెలిపిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర



గడుస్తున్న అరకోరా నిధులు కేటాయిస్తూ ప్రజలకు అన్ని హామీలలో మొండి చేయి చూపించారని ఆరోపించారు. ప్రజల పోరాటాల ద్వారానే ఇంటి స్థలాలను సాధించారని వాటిలో ఇందిరమ్మ నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తాసిల్దార్, ఇతర రెవెన్యూ అధికారులు స్పందించి ఆ స్థలాన్ని పరిశీలించినప్పటికీ లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. వెంటనే ఆ స్థలాలలో 10 లక్షల రూపాయలతో ఇంటి ని నిర్మాణం కోసం ఎదురు కేటాయించి ప్రత్యేక కాలనీగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే తో పాటు ఇతర అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. పేదల పక్షాన పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, బర్ల వెంకటేష్, మల్దాస్ అంజయ్య, బోడ శంకర్, నారాల నరసింహ, దాల్ యాదగిరి, వెంకటేశం, చంద్రశేఖర్, మాదాస్ మంజుల, కలమ్మ, నాగమణి, కృష్ణవేణి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు....

# 33 వ తలసేమియా పురస్కారం అందుకున్న డాక్టర్ బాలు..




రామంతపూర్,వనస్థలిపురం లో రక్తదాన

శిబిరాలు విజయవంతం..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా రామంతాపూర్, వనస్థలిపురంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిలు గా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు పాండయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్ లను అభినందించడం జరిగింది.33 రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ బాలు కు తలసేమియా పురస్కారాన్నీ అందజేయడం జరిగింది,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను మెమొంటోలను అందజేయడం జరిగింది జూలై 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాల నిర్వహించి 3 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించి తలసేనియా చిన్నారులకు అందజేస్తామని అన్నారు.ఇప్పటివరకు 3500 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేసుకోవడం జరిగిందని,దేశంలోనే ఈ ఘనతను సాధించిన ఏకైక సంస్థలుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్,ప్రధాన కార్యదర్శి పబ్బుశేఖర్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేష్, కోశాధికారులు బోనగిరి శ్రవణ్ కుమార్,ఊరే నాగేష్ కుమార్ ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ బోనగిరి శ్రీనివాస్,కోలా వెంకటేష్,పల్లెర్ల బిక్షపతి,గట్టు ప్రకాష్,విశ్వనాధుల మంజునాథ్,దారం వెంకటేష్,బచ్చు శ్రీనివాస్,గ్రానైట్ బాలక్షన్, ధనరాజ్ సుజాత,జయమ్మ,లావణ్యలు పాల్గొనడం జరిగింది.

# పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల డిమాండ్....

**రామన్నపేట జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీ రామ్ దేవ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో బీసీలకు శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ఇటీవల శాసనసభలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని కోరారు. శాసనసభలో చేసిన బిల్లుకు గవర్నర్ ద్వారా పిఓ తీసుకువచ్చి బీసీలకు స్థానిక సంస్థలలో అత్యధిక శాతం అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలకు ముందు ప్రకటించిన మేనిఫెస్టో హామీ ప్రకారం పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 45 శాతం రిజర్వేషన్లు ప్రకటించి, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని లేకుంటే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12 శాతం దాటలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదెక్కడి ప్రజాస్వామ్యం, ఇది ఆటవిక న్యాయం, ప్రజల ఓటతో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రి, మంత్రులుగా పదవులను అనుభవిస్తున్న మీరు స్థానిక సంస్థలలో బీసీలు 42 శాతం పదవులలో ఉండడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించేందుకు ఇలాంటి చిక్కులు ఎందుకు అని నిలదీశారు. రాజ్యాంగంలోని 253 డి6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసుకోవచ్చని ఉన్నప్పటికీ బీసీల రాజకీయ ఎదుగుదల ను అడ్డుకునే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. బీహార్ రాష్ట్రంలో 62%, తమిళనాడులో 70% అమలు అవుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అమలు సాధ్యం కాలేదని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే రాష్ట్ర ప్రభుత్వంపై మరో తెలంగాణ ఉద్యమం జరగక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ నాయకులు బట్టలు ఇప్పించి, ఒరికించి కొట్టిన విషయం తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరువలేదని గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీపీ ఇచ్చిన హామీ



ప్రకారం వెంటనే అమలు చేయాలని లేకుంటే బీసీల ఆగ్రహానికి గురక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, మహిపాల్ రెడ్డి, మోట నవీన్ కుమార్, పులిగిల్ల కృష్ణయ్య, ఆకిటి శివ, మోటి శివ, సాయి, మల్లేష్, విష్ణు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.,...

# రాజ్ సింగ్ అకాల మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

ఐ ఎఫ్ టి యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతాప సభ....

**ఆలేరు న్యూస్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** ఐఎఫ్టియు వ్యవస్థాపక సభ్యులు, జాతీయ నాయకులు, పంజాబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ సింగ్ ఆకాలమరణం కార్మిక వర్గానికి తీరని లోటు అని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజు సింగ్ జూన్ 23న అనారోగ్యంతో ఆయన స్వగృహంలో మరణం పొందాలని తెలిపారు. దేశంలోని రివిజనిస్ట్, సంస్కరణవాద రాజకీయాలకు ప్రత్యామ్నయం కేవలం విప్లవ కార్మిక సంఘమైన నమ్మి 1978లో గౌహతి లో స్థాపించిన ఐఎఫ్టియు వ్యవస్థాపక సభ్యులలో ఆయన ఒకరు అని గుర్తు చేశారు. పంజాబ్ రాష్ట్రంలో భవన, ఇతర నిర్మాణరంగా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, బి ఓ సి కార్మికుల కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డుకు కార్మికుల చెమట చుక్కలు (సెస్) ద్వారా జమ అవుతున్న కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు ఇతర అవసరాలకు వినియోగించకుండా కేవలం కార్మిక సంక్షేపం కోసం ఖర్చు



చేయాలని, కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు, ప్రసవాలకు, ప్రమాద, సహజ మరణం పొందిన కార్మిక కుటుంబాలకు సంక్షేమ బోర్డు నిధులను ఖర్చు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున పోరాటాలను నిర్మించి, ముందుకు నడిపించిన గొప్ప కార్మిక సంఘం నాయకులు అని కొనియాడారు. బి వో సి కార్మికులకు లక్షల రూపాయలను అందే విధంగా పోరాడి విజయం సాధించారని తెలిపారు. కార్మిక వర్గం సమస్యలపై నిరంతరం అనేక పోరాటాలు చేసిన గొప్ప విప్లవ కార్మిక సంఘం నాయకులు రాజు సింగ్ మరణం దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు రాజు సింగ్ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై రైతు వ్యతిరేక విధానాలపై మూడు నూతన రైతు చట్టాలను, నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోర్లను వ్యతిరేకిస్తూ బలమైన కార్మిక వర్గా పోరాటాలను నిర్మించి, ముందుకు నడిపించడంలో నిరంతరం కృషి చేసేవారని అన్నారు. ఆయన మరణం కార్మిక వర్గానికి తీరని లోటు అని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు ఎలగందుల సిద్దులు, వడ్డేపల్లి బాలరాజు, సుంచు రాములు, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్, బెజాడి కుమార్, ఆర్ సీత, చీరబోయిన రాజయ్య, మారుజోడు సిద్దేశ్వర, చీరబోయిన కొమురయ్య, వంగాల నరసింహారెడ్డి, ఆర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు....

# గొంగిడి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు



**ఆత్మకూర్ ఎం జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలంలోని సింగారం గ్రామానికి చెందినయువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంగోజు రామాచారి బుధవారం నాడు, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ డీసీసీబీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత 18 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. అనేకమంది నాయకులు కాంగ్రెస్ పార్టీపై విరక్తితో ఇతర పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజు, ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్వి నాతి మల్లికార్జున్ గౌడ్, మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, పంజాల రాజ గౌడ్, లోడి ప్రదీప్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పన్నాల వెంకట్ రెడ్డి, పల్లెర్ల తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, నాయకులు కొలను అంజిరెడ్డి, వల్లల రాములు, బత్తుల లక్ష్మీనారాయణ, మందుల పరశురాములు, బొల్లెపల్లి శ్రీహరి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భూత రాజు, చంద్రయ్య, కొలను కృష్ణారెడ్డి, వాకిటి నర్సిరెడ్డి, మందుల బిక్షపతి, కిష్టయ్య, కృష్ణంరాజు ముద్దుల రాజు, మందుల అనిల్, గణేష్, కొలను మల్లారెడ్డి, పన్నాల సిద్ధరంజన్ రెడ్డి, బల్లెపు బన్నీ, దాసరి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు....

# చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు....






బిజెపి ఆధ్వర్యంలో కార్యక్రమం....

**ఆలేరు జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య దేశంలో చీకటి అధ్యాయానికి నాంది పలికిందని బిజెపి పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమర్జెన్సీ పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి అనేకమంది విప్లవోద్యమ నాయకులను, స్వాతంత్రం కోసం పోరాడుతున్న జాతీయ భావాలు ఉన్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసిందని గుర్తు చేశారు. రాజ్ నాథ్ సింగ్, జార్జ్ ఫెర్నాండేజ్, అద్వానీ, మురళి మనోహర్ జోషి లాంటి అనేకమంది నేతలు ఎమర్జెన్సీ వలన ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రజా పోరాటాలను అనుచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిరసనకారులపై చర్యలు తీసుకోవడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి, ఎమర్జెన్సీ కో కన్వీనర్ తునికి దశరథ, జిల్లా నాయకులు వర్దమాన్ నరేందర్, ప్రధాన కార్యదర్శులు ఎలుకల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్, శక్తి కేంద్రం ఇంచార్జి పత్తి రాములు, కిసాన్ మోర్చా నాయకులు పూల హనుమంతు, ఉపాధ్యక్షులు సుక్క రాజు, 187 బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, నాయకులు పరమని స్వామి, తదితరులు పాల్గొన్నారు....

# కామారెడ్డి పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో కామారెడ్డి పట్టణ బీజేపీ నాయకుల సమావేశం ఏర్పాటుచేసి పట్టణ బిజెపి కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షుడు మోటూరు శ్రీకాంత్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ లికామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణ బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పట్టణ ఉపాధ్యక్షులుగా చిన్నోళ్ల రజిని కాంత్, చిన్నోజి శ్రీనివాస్, గుణేందర్, గంగాధర్, ప్రవీణ్, విజయ్ పాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లుగా రఘు, రాజ గోపాల్, కార్యదర్శులుగా భుమెష్ యాదవ్, ముల్కా శ్రీనివాస్, రంజిత్, గురుమూర్తి, రాజు, గోవర్ధన్, కోశాధికారిగా మల్లేష్, ఓబిసి మోర్చా అధ్యక్షులుగా ఉప్పు లక్ష్మీపతి, ఎస్సీ మోర్చ అధ్యక్షుడు గా రాజేందర్, గిరిజన మోర్చ అధ్యక్షుడు గా వినోద్, బీజేవైఎం అధ్యక్షులుగా బాలే భరత్, మహిళా మోర్చా అధ్యక్షులుగా బాలమని, కిషన్ మోర్చా అధ్యక్షులుగా రాజు, మైనారిటీ మోర్చా అధ్యక్షులుగా లతీఫ్ లను నియమిస్తున్నట్టు తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ, పట్టణంలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల









**ఆత్మకూర్ ఎం జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని తుక్కపురం మధిర గ్రామం అయినా పోసానికుంట గ్రామానికి చెందిన మాజీ మదర్ డైరీ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సామ సుధాకర్ రెడ్డి విద్యుత్ ప్రమాదంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బుధవారం నాడు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యుత్ ప్రమాదం జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని చెప్పారు, ఈ సందర్భంగా సామ సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# పైప్ లైన్ తో వృధాగా పోతున్న నీరు, పట్టించుకోని అధికారులు



**ఆలేరు జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రం నుండి మండలంలోని మంతపురి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన వాటర్ పైప్లైన్ గత పది రోజుల నుండి నీరు వృధాగా పోతున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైప్లైన్ మరమత్తులు చేపట్టకుంటే కలుషిత నీరు వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది స్పందించి సమస్త పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు....

# బీ ఆర్ ఎస్ వి బడి బాట



**బెల్లంపల్లి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బీఆర్ఎస్వి బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం బెల్లంపల్లి నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ అధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో యువసంఘటన హైస్కూల్ సందర్శించండి జరిగింది.ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మంచిగా లేదు అని నాసిరకం అయిన కూరగాయలు నీళ్ల చారుతో అన్నం పెడుతున్నారు. విద్యార్థులు బీఆర్ఎస్వి కి తెలిపారు. ప్రభుత్వం నుండి అందే సరుకులు సమయానికి రావడం లేదని నిర్వాహకులు అన్నారు.ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్రవీడి విద్యార్థుల కోసం ఆలోచించి సరైన సమయానికి నాణ్యమైన సరుకులు ఇవ్వాలని,అలాగే విద్యార్థులకు అందించే కాస్మొటిక్స్ అందించాలని,విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మధ్యాహ్నం భోజన నిర్వహకులను ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్వి డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మాజీ నియోజకవర్గ అధ్యక్షులు మురుకురి శ్రావణ్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు అడెపు అరుణ్, కార్యదర్శి వడ్డేపల్లి నితీష్,నాయకులు చాణక్య,రోషన్,సాయి కిరణ్,నవీన్, బీఆర్ఎస్వి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రైతుల ఇబ్బందులకు కారణమై, రైతు సంబరాల

ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డ కర్రె...



**యాదగిరిగుట్ట జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** పంటలకు పెట్టుబడి రావాల్సిన సహాయాన్ని ఎగ్గొట్టి, రైతుల కష్టాలకు కారణం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు విజయోత్సవ సంబరాలను జరపడానికి పిలుపు ఇవ్వడం అత్యంత సిగ్గుచేటు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, నార్మల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2.84 250 మంది రైతులు ఉండగా కేవలం 2. 27.544 మందికి మాత్రమే రైతుబంధు భరోసా జమ అయ్యిందని చెప్పారు. అనేక మంది రైతులు తమకు ఉన్న భూముల విస్తీర్ణానికి అనుకూలంగా వర్షాకాలం సీజన్ రైతు భరోసా అందక అయోమయానికి గురవుతున్నారని చెప్పారు. గత రెండేళ్లుగా రైతు బరాసాలు నిలిపివేసి స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇచ్చారని ఆరోపించారు. ఎన్నికలు వస్తే కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు గుర్తురారా అని నిలదీశారు. బోగస్ గ్యారంటీలు, 420 హామీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. మహిళలకు కులం బంగారం, 2500 భృతి, విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్నింటిని మర్చిపోయారని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాధపాక నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్ బీ.సా. కృష్ణంరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు....

## మృతురాలి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గొంగిడి




**గుండాల న్యూస్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వస్తాకొండూర్ గ్రామ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్న అమ్మమ్మ కమలమ్మ అనారోగ్యంతో బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న మాజీ డిసిసిబి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి హుటాహుటిన మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మన ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, పిట్టల పూర్ణచందర్, ప్రభాకర్ రెడ్డి, అనంతుల శేఖర్, కొమ్మగళ్ల దయాకర్, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## మాదకద్రవ్యాలతో యువతకు తీరని నష్టం

ప్రభుత్వ విప్ బీర్ల....






**ఆలేరు న్యూస్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** నేడు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను అర్ధాంతరంగా ముగించుకుంటున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం నాడు హైదరాబాదులోని నెక్లెస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మాటకద్రవ్యాలపై అవగాహన, అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అడ్లూరి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తో కలిసి ఆయన హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదకద్రవ్యాలు వద్దు, జీవితాలు ముద్దు అనే నినాదంతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా గోడ బ్రతుకులను ఆవిష్కరించి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చైతన్యవంతమై యువత తిప్పికొట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు.

## భూ భారతి సదస్సులలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

తాసిల్దార్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు...



**భువనగిరి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించిన సదస్సులలో రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు తాసిల్దారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల నుండి అందిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు....

## అంగన్వాడీ కేంద్రాలకు ప్రీస్కూల్ విద్య పుస్తకాలు పంపిణీ




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రీస్కూల్ విద్యకై ఏర్పాటు చేయబడిన 3ం పిపి1, 4ం పిపి2 సిలబస్ పుస్తకాలు, నవ చేతన, ఆధార్ శీల పుస్తకాలను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎన్.లక్ష్మీ పార్వతి, సూపర్వైజర్లు రాధా జ్యోతిలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాజీపాలెంలో పొలం పిలుస్తుంది




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెం పోతాకట్టవారిపాలెం లో గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలను వ్యవసాయ విస్తరణ అధికారిణి ప్రశాంతి నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .పెసర పంట లో పల్లాకు తెగులును గమనించడం జరిగింది. పల్లాకు తెగులు సోకిన మొక్కలను గమనించిన వెంటనే పీకి పారవేయాలి. తెల్లదొమ ను అరికట్టుటకు పసుపు రంగు జిగురు అట్టలను ఎకరానికి 8నుండీ 10 వరకు పెట్టుకోవాలి తెలిపారు రైతులు పొలం పిలుస్తుంది కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగంలో మంచి దిగుబడి అధిక లాభాలు సాధించవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## రైతుల సహకారంతో పంట కాలువలు,బోదులు అభివృద్ధి,

చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి.




**ఆలమూరు,జూన్ 25(అఖండ భూమి న్యూస్):**రైతులను సంఘటితం చేసి వారి సహకారంతో పంట కాలువలు, పంట బోదులు అభివృద్ధి చేయటం జరిగిందని ఆలమూరు మండలం చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి తెలిపారు. ఆలమూరు మండలం కలవచర్ల గ్రామంలో బుధవారం రైతులను సంఘటితం చేసి వారి సహకారంతో సుదీర్ఘ కాలంగా మూసుకుపోయిన పంట కాలువ తవ్వకాలు చేపట్టి పంట భూములకు సక్రమంగా సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఎంపిక చేసిన కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్,ఎమ్మెల్యే బండారు సత్యానంద రావుల సహాయ సహకారాలతో ఈ ఏడాది పలు కాలువ లు,డ్రైన్లు తవ్వకాలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. సుదీర్ఘ కాలంగా పంట కాలువలు అభివృద్ధి లేక సాగునీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సాగునీటి సంఘాలు ఏర్పాటుతో ముఖ్యంగా చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి కృషి అభినందనీయమని పలువురు రైతులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

# అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల అడ్మిషన్లో తల్లిదండ్రులకు శాపం

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి" కూడ రాధాకృష్ణ"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆదివాసి ప్రాంత 11 మండలాలలో విద్యార్థుల అడ్మిషన్లకు స్కూల్లు చుట్టూ తల్లితండ్రులు తిరుగుతున్న స్కూళ్లలో తమ పిల్లలకు జాయిన్ చేయలేకపోతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రాధాకృష్ణ మాట్లాడుతూ మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు విద్యార్థులకు వివిధ పాఠశాలల్లో జాయినింగ్ చేయడానికి తల్లితండ్రులు పాఠశాలల చుట్టూ తిరుగుతున్న ఆయా స్కూల్లో ప్రధానోపాధ్యాయులు స్కూల్లో సీట్లు ఖాళీ లేవని చెప్పటంతో విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు నరకయాతన పడుతున్నారని తెలిపారు. దీనికి అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమని, వారన్నారు. ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థులకు అనుకూలంగా స్కూళ్లలో సీట్లు పెంచి విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వవలసిపోయి , విద్యార్థులకు తల్లిదండ్రులకు స్కూల్లో చుట్టూ తిప్పడం భావ్యం కాదని ఇది కేవలం అధికారులు నిర్లక్ష్యంతోనే ప్రతి సంవత్సరం విద్యార్థుల తల్లితండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. తల్లితండ్రులు తమ పనులు మానుకొని స్కూల్లో విద్యార్థుల జాయిన్ కోసం రోజుల తరబడి పాఠశాలలో చుట్టూ విద్యార్థుల తల్లిదండ్రులు తిరుగుతున్న కనీసం ప్రభుత్వానికి అధికారులకు పట్టీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా ప్రతి పాఠశాలలో మూడవ తరగతి నుండి 8వ తరగతి వరకు ప్రతి విద్యార్థిని, విద్యార్థికి స్కూల్ అడ్మిషన్లు ఇప్పించాలని, లేనిపక్షంలో తల్లిదండ్రులతో ఆందోళన చేయవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటి లో సీట్లు సాధించిన భూపతిపాలెం

# గురుకుల పాఠశాల ముగ్గురు విద్యార్థులు



వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 25:** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భూపతి పాలెం గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు జగ్గంపేట మండలంమల్లిసాల గ్రామానికి చెందిన పి తేజశ్రీ నాగుకి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్ , గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎం బాల రాజేష్ కి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్, గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన పి మనోహర్ శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ క్యాంపస్ సీట్లు సాధించారు. వారందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అదేవిధంగా భూపతిపాలెం స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులకు ప్రతిభా అవార్డు గెలుచుకోవడం జరిగిందని వీరందరికీ 20 వేల రూపాయలు చొప్పున లక్ష రూపాయలు ప్రభుత్వం అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూలుకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తూ ఈ విద్యా సంవత్సరంలో అనేకసార్లు భూపతిపాలెం స్కూల్ కి వెళ్లి విద్యార్థుల యోగక్షేమాలు, వసతి వారి యొక్క చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలను సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) రేఖ బుల్లి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలమూరు మండల తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక పూర్తి

**ఆలమూరు, జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలంలోని 18 గ్రామాలకు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక పూర్తయినట్లు మండల తెదేపా అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావులు బుధవారం వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల వివరాలను వారు ప్రకటించారు. మడికి గ్రామ తెదేపా అధ్యక్షునిగా దొండపాటి సుబ్బరాజు,ప్రధాన కార్యదర్శిగా కుడెలి సత్తిబాబు, చెముడు లంక గ్రామ తెదేపా అధ్యక్షునిగా కొత్తపల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుండుమల్ల వీర వెంకట రామారావు, చొప్పెల్ల గ్రామ తెలుగుదేశం అధ్యక్షునిగా మద్ది సతీష్, ప్రధాన కార్యదర్శిగా వెన్నా భీమశంకరం,నర్శిపూడి గ్రామ తెదేపా అధ్యక్షునిగా రాయుడు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా పలివెల రామకృష్ణ,మోదుకూరు గ్రామ తెదేపా అధ్యక్షునిగా దాయని నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎడ్లపల్లి నాగేంద్ర, గుమ్మిలేరు గ్రామ తెదేపా అధ్యక్షునిగా యాదగని సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా కడియాల రామకృష్ణ, పెదపళ్ల గ్రామ తెదేపా అధ్యక్షునిగా నామాల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పిల్లి సతీష్ కుమార్, పినపళ్ళ గ్రామ తెదేపా అధ్యక్షునిగా కొత్తూరి శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పిల్లి సురేష్, సంధిపూడి గ్రామ తెదేపా అధ్యక్షునిగా సూరంపూడి పట్టాభి, ప్రధాన కార్యదర్శిగా గుబ్బల గోపి,చింతలూరు గ్రామ తెదేపా అధ్యక్షునిగా వైట్ల గంగరాజు, ప్రధాన కార్యదర్శిగా మట్టా రామకృష్ణ, సూర్యారావుపేట గ్రామ తెదేపా అధ్యక్షునిగా కాలా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నేరేడుమిల్లి దుర్గారావు, ఆలమూరు గ్రామ తెదేపా అధ్యక్షునిగా ఈదల రామారావు, ప్రధాన కార్యదర్శిగా కేత రాంబాబు,కలవచర్ల గ్రామ తెదేపా అధ్యక్షునిగా అనదాసు బూరయ్య, ప్రధాన కార్యదర్శిగా కోలపర్తి సురేష్, పెనికేరు గ్రామ తెదేపా అధ్యక్షునిగా గొడవర్తి సూర్య భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా గుత్తుల శ్రీకృష్ణ నారాయణమూర్తి, నవాబుపేట గ్రామ తెదేపా అధ్యక్షునిగా నామాల వి.వి సత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా బొక్క దుర్గాప్రసాద్,బడుగువానిలంక గ్రామ తెదేపా అధ్యక్షునిగా పాలూరి గోవిందరాజు ప్రధాన కార్యదర్శిగా అన్నందేవుల నాగేంద్రబాబు,మూలస్థానం గ్రామ తెదేపా అధ్యక్షునిగా గానుగుల సూరన్న, ప్రధాన కార్యదర్శిగా ఇళ్ల చిన్న ఆంజనేయులు, జొన్నాడ గ్రామ తెదేపా అధ్యక్షునిగా గుత్తుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా నెక్కంటి వీరబాబు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను తెలుగుదేశం నాయకులు అభినందించారు.

# అర్హత ఉన్నా తల్లికి వందనం సున్నా!



ఎద్దుమామిడి పాఠశాలలో 20 మంది విద్యార్థులు పరిస్థితి.

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయతలపెట్టిన ' తల్లికి వందనం ' పథకం కొందరి కి అందని ద్రాక్ష లా తయారయిందని పలువురు ఆదివాసీ పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కోవకు చెందిన వారే కొయ్యూరు మండలం అంతాడ పంచాయితీ శివారు ' ఎద్దుమామిడి ' జీపిఎస్ పాఠశాల విద్యార్థుల పరిస్థితి. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించినట్టుగానే ' తల్లికివందనం పథకం కోసం అంతాడ పంచాయితీలో ఉన్న ఎద్దుమామిడి జీపిఎస్ పాఠశాలలో చదివే 20మంది విద్యార్దులకు తల్లికి వందనం పథకం నకు ప్రతిపాదించినట్టు పాఠశాల ఉపాధ్యాయులు దుచ్చరి మల్లేష్ తెలిపారు.ఈ పాఠశాల విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలంటూ సంబధిత విద్యా శాఖ అధికార్లును కోరగా ప్రతిపాధిస్తామని చెప్పారని ఆ గ్రామ పిల్లలు తల్లిదండ్రులు తెలిపారు. ఇంతవరకు ఆ పథకం యొక్క డబ్బులుతమ పిల్లలు అకౌంట్ లో పడక పోవటంతో ఆయా అధికార్లకు తెలపగా మీ పిల్లల డైస్ కోడ్ ఒపెన్ కాలేదని అధికార్లు చెబుతున్నట్టు పిల్లల తల్లిదండ్రులు సంఘం ప్రసిడెంట్ కూడా సింహాద్రి తెలిపారు ఇదే విషయమై పాడేరు లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని తెలిపారు అయితే. రేపటితో తల్లికి వందనం పథకం నకు కాల వ్యవధి పూర్తి కావస్తున్నందున అర్హత అండి తమ పిల్లలకు తల్లికి వందనం పథకం అందకపోవటం పట్ల ఆయా పిల్లల తల్లిదండ్రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పాఠశాల హెచ్ ఎం దుచ్చరి మల్లేష్ ను తెలపగా గత మూడేళ్ళ నుంచి ఆ పాఠశాలలో విద్యార్థులకు డైస్ కోడ్ నంబర్ లేకపోవటమే కారణంగా చెబుతున్నారు. దీంతో పిల్లల డైస్ కోడ్ నమోదు చేయకపోవటం, దీనిపై మండల అధికార్లు పట్టించుకోవటం వల్ల అర్హత ఉండి తామంతా ప్రభుత్వ పథకం పొందలేకపోతున్నామని తక్షణమే స్పందంచి గడువు ముగుస్తున్న నేపథ్యంలో తమ పిల్లలకు తల్లికి వందనం వర్తింపజేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివాసీ పిల్లలకు తల్లికి వందనం పథకం అందకపోతే సంభధిత అధికార్లదే భాధ్యత అవుతుందని పిల్లల తల్లిదండ్రులు అన్నారు.

## నిలిసిన డ్రేనేజి పనులు పాఠశాలకు వెళ్ళలేక పిల్లలు టీచర్స్ అవస్థలు

జాతీయ రహదారి నిర్మాణ సంస్థ రోడ్డు కాంట్రాక్టర్ల నిర్వహకం ..



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రహదారి నిర్మాణ సంస్థ చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా గత ఏడాది లో పెద్ద మాకవరం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను అనుకుని ఎన్ హెచ్ 516హై వే రోడ్డు ను పాఠశాల గేట్ పక్కనుండే డ్రేనేజి నిర్మించారు .ఈ డ్రైనేజీ పనులను పూర్తి చేయకపోవటంతో పాఠశాల లోపలకు వెళ్లే మార్గంతో పిల్లలు, ఉఫాధ్యాయులు, పలువురు తల్లితండ్రులు దీనిని దాటి వెళ్ళలేక తీవ్ర అవస్థలు పడుతున్నట్టు తెలిపారు.ఈ పనులను గత 4నెలలుగా పూర్తి చేయక నిలిపేశారు.హై వే కాంట్రాక్టర్ దాదాపు డ్రైన్ చాలా వరకు పూర్తి చేసి పాఠశాల గేటు కు ఎదురు భాగం వద్దనే నిర్మించకుండా డ్రైనేజీ అర్ధంతంగా వదిలేశారు. దీంతో డ్రైనేజీ నిర్మించాల్సిన ప్రదేశం గేట్ కు తిన్నంగా ఉండటంతో 10 అడుగుల మేరా పిల్లలు, ఉఫాధ్యాయులు నిత్యం దిగి వెళ్ళలేక నా నా అవస్థలు పడుతున్నట్టు పలువురు ఉఫాధ్యాయులు, విద్యార్థినిలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 4నెలలగా ఇదే పరిస్థితి ఉండగా, ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఈ డ్రైనేజీ ప్రదేశ ప్రాంతంలో జారిపోవటంతో లోపలకు వెళ్ళలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు చెబుతున్నారు. అలాగే పాఠశాలకు, విద్యార్థులకు కావలసిన సామాగ్రిని తరలించేందుకు కూడా అష్ట కష్టాలు పడుతున్నామని హాస్టల్ నిర్వాహకులు తెలిపారు.తక్షణమే సంబధిత హై వే కాంట్రాక్టర్ స్పందించి డ్రైనేజీ ప్రాంతంలో పిల్లలు, ఉఫాధ్యాయులు పడే ఇబ్బంది తొలగించాలని అర్ధంతంగా నిలిచి ఉన్న డ్రైనేజీ ని పూర్తి చేయాలని వారంతా కోరుతున్నారు.

## గన్నవరంలో మంచి నీటి సమస్య పరిష్కరించాలి

ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లిన జనసేన నాయకులు



**నాతవరం అనకాపల్లి జిల్లా జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం గన్నవరం గ్రామంలో తొమ్మిది నెలలుగా మంచినీటికి సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల ఇంచార్జ్ అభివృద్ధి అధికారి ఉషశ్రీ దృష్టికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న దొరబాబు, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ తీసుకు వెళ్లినట్లు తెలిపారు. బుధవారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో దొరబాబు గణేష్ మాట్లాడుతూ గన్నవరం గ్రామంలో 9 నెలలుగా త్రాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయమై మండల అభివృద్ధి అధికారి ఉషశ్రీ దృష్టికి తీసుకు వెళ్లడంతో రెండు మూడు రోజుల్లో గ్రామంలో పూర్తిస్థాయిలో పరిశీలించి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మారిశెట్టి రాజా సేనాపతి రమేష్ ప్రగడ చినబాబు ఎర్ర దొరబాబు తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన విద్యా బోధనకు ఉపాధ్యాయుల కొరత తీర్చే విధంగా వెంటనే అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలి రాష్ట్ర అధ్యక్షులు



శ్రీ ఎల్. సాయి శ్రీనివాస్





**జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు పూర్తి చేసినప్పటికీ జిల్లాలోని చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించే విధంగా వెంటనే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు పూర్తిచేయాలని, లేదా డీఎస్సీ నియామకాలు జరిగేంతవరకు ఉపాధ్యాయుల కొరత ఉన్న ప్రతి పాఠశాలలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ నియామకం వెంటనే చేపట్టాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎల్. సాయి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదోని పర్యటనలో భాగంగా పాఠశాల మౌలిక వసతులను, విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా ఆదోని రూరల్, అర్బన్ మరియు కౌతాళం మండలాల ఎస్ టి యు నాయకులు సుంకన్న వీర చంద్ర యాదవ్ మహదేవప్ప సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో ఆదోని ప్రాంతంలోని మధిర111, విరుపాపురం, దొడ్డనగిరి ఉన్నత పాఠశాలను రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ టి.కే. జనార్ధన తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సాయి శ్రీనివాస్ సందర్శించి వివిధ సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయినప్పటికీ ఇంకా పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లించలేదని కావున వెంటనే పెండింగులో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలు, 11వ పిఆర్సి బకాయిలు, పిఎఫ్, ఏపీజిఎల్ఐ బకాయిలు మరియు సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాయిలను, పదవి విరమణ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వం 2023 జూలై నెలలో 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయడమైనదని. ప్రస్తుత ప్రభుత్వం 12వ పిఆర్సి కమిషన్ పునరుద్ధరణకు కృషిచేసి వెంటనే 12వ పిఆర్సి ని రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ కార్మికులకు అమలు చేయాలని, పిఆర్సి అమలు ఆలస్యమైతే ఇంటీరియమ్ రిలీఫ్ ను ప్రకటించాలని కోరారు. 2024 జనవరి నుండి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు చెల్లించవలసిన 3 డి ఏ బకాయిలను జులై 2025 జీతం నుండి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల పదోన్నతులు బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు వెంటనే కేడర్ స్ట్రెంత్ ను, పొజిషన్ ఐడీలను అప్డేషన్ చేసి 2025 జూన్ నెల జీతాలు సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు వెంకోబా షేక్షావలి ఆంజనేయ సూర్యుడు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత : డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ ఇబి దేవీ

**అనంతపురం ( ఎబి నెట్వర్క్) జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు ఆర్ బి ఎస్ కే నిర్వహణలో ముందుకు సాగుతున్నాయి. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నాయి సమగ్ర ఆరోగ్యపరిశీలన, స్క్రీనింగ్, ప్రాథమిక చికిత్సలు తదుపరి అవసరమైన వారికి రిఫరల్ కార్యక్రమం ద్వారా ఎం ఓ యు ద్వారా ఖరీదైన మెడికల్ మరియు శాస్త్ర చికిత్సలు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా సేవలను అందిస్తూ చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు ఇందులో సెకండరీ హెల్త్ మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి వివిధ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి బాధ్యతతో నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో 0%-%18 ఏళ్ల వయస్కులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గుర్తించిన సమస్యలకు %ణజు×జ% మరియు ప్రత్యేక వైద్య కేంద్రాలు %ూాఖ% ద్వారా చికిత్స అందిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా పుట్టుకతో వచ్చే లోపాలు ,పోషకాహార లోపాలు, వ్యాధులు శరీర ఎదుగుదలలో వచ్చు లోపాలు దంత సమస్యలు మరియు కంటి చూపు లోపాలు మొదలైనవి గుర్తించి తగిన వైద్యం అందిస్తున్నారు.

**దాదాపు 343470 లక్షల మందికి పరీక్షలు:** అనంతపురం జిల్లాలో ఇప్పటికే 343470 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సకు తరలించారు. ఈ సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. వైద్య బృందాలు స్కూళ్లు, అంగన్‌వాడీలను సందర్శించి ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేస్తున్నాయి.

**అనంతపురం జిల్లాలో లక్ష్యాలు:**

లెక్కల్లో ఇలా:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: 51

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:25

మొబైల్ మెడికల్ యూనిట్లు:35

జిల్లా త్వరిత చికిత్స కేంద్రం (%ణజు×జ): 1

అంగన్‌వాడి కేంద్రాలు: 2302

పరీక్షించిన పిల్లలు:121778

అంగన్‌వాడి కేంద్రాలలో - మొత్తం 4డి సమస్యలతో గుర్తించబడిన పిల్లలు: 397

ప్రభుత్వ పాఠశాలలు: 1746

పరీక్షించిన విద్యార్థులు:221692

ప్రభుత్వ పాఠశాలల్లో - మొత్తం 4డి సమస్యలతో గుర్తించబడిన పిల్లలు: 1,243

ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి, ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాము. ప్రతి చిన్నారికి సమగ్ర ఆరోగ్య పరీక్షలతోపాటు తగిన మార్గదర్శకాలు పాటిస్తూ అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ఆర్ బి ఎస్ కే విజయవంతంగా అమలవుతోంది.



# తల్లికి వందనంతో మహిళల్లో ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగింది : ప్రత్తిపాటి



ఇంట్లో ఎంతమంది ఉంటే అందరు పిల్లలకు చంద్రబాబు డబ్బులు వేశారన్న మహిళలు

## లోకేశ్ సమర్థవంతంగా పథకం అమలుచేసి ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచారు : ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** తల్లికి వందనం పథకంపై మహిళల నుంచి అనూహ్యస్పందన వ్యక్తమవుతోందని... ప్రభుత్వంపై ఆడబిడ్డల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం నాదెండ్ల వెళ్లిన ప్రత్తిపాటి... తల్లికి వందనం పథకం తీరుతెన్నులపై స్థానిక మహిళలతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా, ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ ప్రభుత్వం డబ్బులు వేసిందంటూ ప్రత్తిపాటి ఎదుట మహిళలు సంతోషం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం బాగా ఇచ్చిందా... చంద్రబాబు బాగా చేశారా అని ప్రత్తిపాటి అడగ్గా... "జగన్ ఒక్కపిల్లాడికే ఇచ్చాడు...అదీ రెండేళ్లు ఇవ్వలేదు. చంద్రబాబు ఇప్పుడు అందరికీ ఇచ్చాడు" అని మహిళలు సంతోషంగా సమాధానమిచ్చారు. చంద్రబాబు బాగా పనిచేస్తున్నాడని.. ఆయన పడుతున్న కష్టం మేం కూడా చూస్తున్నామని ఆడబిడ్డలు అనడంతో.. బాగా గమనిస్తున్నారని ప్రత్తిపాటి వారిని మెచ్చుకున్నారు. ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ ప్రభుత్వం తల్లికి వందనం కింద సాయం చేయడం సామాన్యవిషయం కాదని ప్రత్తిపాటి తెలిపారు. పిల్లల చదువుల గురించి దిగులు పడకుండా తల్లులు ప్రత్యేకశ్రద్ధ పెట్టి వారిని ప్రయోజకుల్ని చేయాలని మహిళలకు సూచించిన ప్రత్తిపాటి.... మీ పిల్లల్ని బడికి పంపించకపోతే లోకేశ్ ఊరుకోడంటూ వారితో చమత్కరించారు. మహిళలతో ప్రత్తిపాటి మాట్లాడుతూ... మంత్రి లోకేశ్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టి.. మంచి నిర్ణయాలు అమలుచేస్తున్నాడన్నారు. లోకేశ్ సమర్థత.. సరైన ఆలోచనావిధానంతో ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. మహిళలు సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు ఆలోచన అని.. ఇల్లాలి ఆనందం ఇంటికి వెలుగుతీసుకొస్తుందని నమ్మే వ్యక్తి కాబట్టే డ్వాక్రా సంఘాలతో తెలుగు మహిళల్ని మహారాణుల్ని చేశాడని ప్రత్తిపాటి కొనియాడారు.

# పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించిన ప్రత్తిపాటి..

## కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతుంది



**చిలకలూరిపేట జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే ఆంధ్రప్రదేశ్ దేశం గర్వించేలా అభివృద్ధి చెందుతుందని, అప్పుడే ప్రజలకు ఎనలేని మేలు జరుగుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయ విద్యాభివృద్ధి కమిటీ, ఆంధ్రప్రదేవ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు, తెలగ, బలిజ, తూర్పుకాపు వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం, పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. కూటమిపార్టీల కలయిక రాష్ట్రప్రజలకు స్వేచ్ఛా సంతోషాలు తీసుకొచ్చిందన్న ప్రత్తిపాటి, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 67 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం ఒకేరోజు 8,700కోట్లు తల్లుల ఖాతాల్లో జమచేసిన ఘనత చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లకే దక్కుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్టు ఐక్యతే మనందరి బలమని, ఆయనలానే మిగతా నాయకులుకూడా విశాలదృక్పథంతో ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. గత ప్రభుత్వం ప్రజలు.. నాయకులతో పాటు, సామాజికవేత్తలు. స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల్ని కూడా తీవ్రంగా ఇబ్బందిపెట్టిందని ప్రత్తిపాటి చెప్పారు. తమ వర్గాల్లోని పేద విద్యార్థుల్ని ప్రోత్సహిస్తూ, వారికి అండగా నిలుస్తున్న శ్రీ కృష్ణదేవరాయ విద్యాభివృద్ధి కమిటీ, ఏపీ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు, సభ్యుల్ని ప్రత్యక్షంగా అభినందిస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. పదోతరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించి ఉన్నత చదువుల దిశగా వారిని ప్రోత్సహించడం మంచి నిర్ణయమని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, తోట బ్రాహ్మస్వాములు, మిరియాల రత్నా కుమారి, రాయల శ్రీనివాస్, బత్తినేని శ్రీనివాసరావు, రావు సుబ్రమణ్యం, చెన్నకేశవుల రమేష్, బలిశెట్టి విజయ్ కుమార్, అంకిరెడ్డి రమేష్ తదితరులున్నారు.




# జనసేన పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నడుచుకోవాలి

## నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సూర్యచంద్ర

**గొలుగొండ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాలు,ఆశయాలకు అనుగుణంగా జనసైనికులు నడుచుకోవాలని నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర స్పష్టం చేశారు. బుధవారం గొలుగొండలో పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడిన వారిని ఉపేక్షించబోమని,పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కొంతమంది సొంత నిర్ణయాలతో పార్టీకి హాని కలిగించే కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోక తప్పదని తేల్చిచెప్పారు.గ్రూపు రాజకీయాలు పార్టీకి తగవని, అలాంటి వారని ఉపేక్షించేది లేదని,గ్రూపు రాజకీయాలు వల్ల పార్టీ కి నష్టమే తప్ప,అలాంటి వారి వలన పార్టీకి ప్రయోజనం లేదని, కాబట్టి ఇప్పటికైనా అందరూ బేదాభిప్రాయాలూ ప్రక్కన పెట్టి,సమన్వయంతో కలిసికట్టుగా పని చేసేందుకు ముందుకు రావాలని,జనసేన సిద్ధాంతాలు,పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వారికి తగిన గుర్తింపు,స్థానం ఎప్పుడూ ఉంటుందని,అయితే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు.పార్టీ ఆదేశాల మేరకు నర్సీపట్నం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులను,నర్సీపట్నం మున్సిపాలిటీలో ప్రతి వార్డులో ఇన్‌ఛార్జ్‌లను త్వరలో నియమించనున్నట్లు సూర్యచంద్ర వెల్లడించారు.పార్టీ నిర్ణయాలకు తలొగ్గి,జనసైనికులు ఐకమత్యంతో ఒక త్రాటిపై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోయిన చిరంజీవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల దేవి,ప్రసాద్ బాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, గొలుగొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కలి మహేష్, అబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కీళ్లుపల్లి లో ఒకరు అరెస్ట్



**జి.మాడుగుల జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల మావోయిస్టులకు వరుస ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. పది రోజుల క్రితం ఇద్దరు మావోయిస్టులను ఎన్కౌంటర్ చేసిన పోలీసులు తాజాగా ఒక మావోయిస్ట్ ను ఆదివారం అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. అల్లూరి జిలా,మారేడు మిల్లీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు అమరులు అయినట్టు ముందుగా ప్రచారం జరిగిన అందులో ఒకరు తప్పించు కున్నట్టు సంచారం.కేంద్ర కమిటీ సభ్యుడు, ఏ ఓ బి కార్యదర్శి ఉదయ్, అలియాస్ గజర్ల రవి తో పాటు ఏ ఓ బి స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ అలియాస్ వెంకట రవి చైతన్య మృతి చెందగా ఈ ఎన్కౌంటర్ నుండి మరో మావోయిస్ట్ సంజూ తప్పించు కొన్నాడు. సంజూ ను ఆదివారం లువ్వాసింగి పంచాయతీ కీళ్ళు పల్లి లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తుంది. పోలీసుల అదుపులో ఉన్న సంజు ది ఒడిస్సా రాష్ట్రం నారాయణ పట్నం ప్రాంతం గా భావిస్తున్నారు. ఉదయ్, అరుణ తో పాటు మృతి చెందాడని తొలుత ప్రకటించిన ఇప్పుడు పోలీసుల చెంత ఉన్నాడని సమాచారం. అయితే సంజు ను అరెస్ట్ చేస్తునట్టు కానీ సరెండర్ చేస్తునట్టు కానీ ఇప్పటి వరకు పోలీసులు నిర్ధారించలేదు. దీంతో సంజు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన ముదునూరి మురళి రాజు





**జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం వై.యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న మురళీ రాజు అనంతరం వై. యస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీ కృష్ణం రాజు

# చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న జగ్గంపేట ఎస్సై రఘునాధరావు



**కాకినాడ జిల్లాజగ్గంపేట జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన కాకినాడ జిల్లా జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావును కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ అభినందిస్తూ ప్రశంస పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి జాతీయ రహదారి మీదుగా అక్రమంగా గంజాయి రవాణా అడ్డుకట్ట వేసేందుకు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ చేపట్టిన చర్యల్లో భాగంగా గంజాయి రవాణా పై ఇటీవల జగ్గంపేట సర్కిల్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో, గంజాయి రవణ ముద్దాయిలను అదుపులోకి తీసుకుని, అరెస్టు చేసే కేసులలో జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో బుధవారం కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన క్రైమ్ మీటింగ్ అనంతరం ఎస్సై అభినందిస్తూ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై రఘునాథరావుకు పలువురు శుభాకాంక్షలు.

# వేల్పూరి వారి పుష్పాలంకరణ,గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని జొన్నాడ గ్రామంలో బుధవారం జరిగిన వేల్పూరి రవికుమార్,విధ్యాధరి దంపతుల ముద్దుల కుమార్తె సత్య ప్రజ్ఞ రజస్వల వేడుకలో పాల్గొని చిన్నారి సత్య ప్రజ్ఞ ని ఆశీర్వదించి, వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్,రూరల్ సిఐలు ఎం. శేఖర్ బాబు,సిహెచ్ విద్యాసాగర్,ఆలమూరు ఎస్సై ఎం.అశోక్,ఏ ఎస్సై సూర్యచంద్రరావు,జొన్నాడ గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాసు,మాజీ సర్పంచ్ ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి(దొరబాబు),ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి,తాడి మెహర్ ఆదిత్య రెడ్డి,రామానుజుల శేషగిరిరావు,చల్లా నానాజీ,చల్లా భూషణం,కట్టా ప్రసాద్,సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు),బొబ్బా శ్రీనివాసు(ఈనాడు శ్రీను),నార్గని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# యోగ ప్రోగ్రాం నిర్వహణపై ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు కు బెస్ట్ అవార్డు



**ఆలమూరు, జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** యోగ కార్యక్రమాలు నిర్వహణలో ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు కు జిల్లా ఉత్తమ అవార్డు లభించింది. అవార్డును బుధవారం అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవో శ్రీకర్ చేతులమీదుగా అందజేశారు. యోగ డే కార్యక్రమాల్లో భాగంగా గత నెల రోజులుగా ప్రభుత్వం యోగా నిర్వాహణపై చేసిన సూచనలు సలహాలను తూచా తప్పకుండా అమలు చేయడంలో ఆలమూరు మండలం ముందంజలో ఉండడంతో ఈ కార్యక్రమాలు నిర్వహణ బాధ్యత వహించిన ఎంపీడీవో రాజును అభినందించి బెస్ట్ సర్వీస్ అవార్డును అందజేశారు. యోగా నిర్వహణలో అవార్డు స్వీకరించిన ఎంపీడీవో రాజు ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఎంపీపీతో పాటు కూటమి నాయకులు, పలువురు అధికారులు అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అందజేశారు



**ప్రత్తిపాడు జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** నియోజక వర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 12 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 13,95,118 రూపాయలు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అందజేశారు ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయా గ్రామాల ఎన్డీఏ కూటమి శ్రేణుల సమక్షంలో ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు కి నియోజవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు

అఖండ భూమి

గురువారం 26-06-2025

## జూన్ 27 న విశాఖపట్నం శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో మిగులు సీట్ల భర్తీ కౌన్సెలింగ్



**గొలుగొండ జూన్ 25 (అఖండ భూమి న్యూస్:)** అనకాపల్లి జిల్లా గొలుగొండ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష రాసి,సీటు సాధించలేని విద్యార్థులకు సంతోషకరమైన వార్త. ఈ నెల 27న విశాఖపట్నంలోని శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీ కోసం అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారని,ఈ కౌన్సెలింగ్‌కు పరీక్ష రాసిన విద్యార్థులు తమ ర్యాంక్ కార్డు, ఆధార్ కార్డుతో హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ వై.కోటేశ్వరరావు తెలిపారు.అలాగేఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కొరకు కేవలం దరఖాస్తు మాత్రమే సమర్పించి, పరీక్ష వ్రాయని విద్యార్థులకు ప్రత్యేక అవకాశం కల్పించడం జరుగుతుందని,అభ్యర్థులు జిల్లా కలెక్టర్ అనుమతి పొందాలని అలాగే 10వ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ వెల్లడించారు.ఈ విషయంపై ప్రత్యేక సమాచారం విద్యార్థులకు అందజేయనున్నామని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు.

## అదనంగా కరెంటు వాడుతున్నారా 50శాతం రాయితీ తో క్రమబద్ధీకరించుకోండి.

ఈ నెల 30 వరకు చివరి తేదీ.

ఏ ఈ నాగేశ్వరరావు వెల్లడి.



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సంవత్సరం వినియోగదారులు అదనపు విద్యుత్ లోడు సమస్య ఏదురు కొంటున్న నేపథ్యంలో ఇటువంటి ఇబ్బందులను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని విద్యుత్ శాఖ ఏ ఈ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గృహ వినియోగదారులకు అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు 50శాతం రాయితీ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం ఈ నెల 30వ తేది వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. గృహాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో లైట్లు, ఫ్యాన్లు , ఏ సి ఇతర గృహోపకారణాల వినియోగాన్ని అంచన వేసి లోడును కిలోవాట్స్ లో లెక్కించి సెక్యూర్టీ డిపాజిట్ డెవలప్మెంట్ చార్జీలను కట్టించుకుంటారని అన్నారు. అధిక శాతం మంది దరఖస్తు లో రెండు, మూడు, కిలోవాట్స్ కు అనుమతి తీసుకుంటారని తెలిపారు. ఈ లెక్క ప్రకారమే అధికార్లు ఆ ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తారని, ఆ తర్వాత ఏసి లు, వాషింగ్ మిషన్ గ్లీజర్స్ వంటివి ఏర్పాటు తో అందుకు అనుగుణంగా చార్జీలను పొడవల్సి ఉంటుందన్నారు. వారు చెల్లించిన్ సెక్యూర్టీ డిపోజిట్ ఆధారంగా విద్యుత్ వినియోగిస్తున్న రా లేదా అదనపు గృహోపాకరణలు వినియోగిస్తున్నారు అనేది తెలుసుకుని తనిఖీలు చేసి గుర్తిస్తే లోడ్ ను బట్టి వారికి జరిమానా విస్తారాన్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం తక్షణ కర్తవ్యంగా ప్రస్తుత వినియోగం పై లెక్కించి ఎన్ని కిలోహెూల్ట్స్ వాడింది లెక్కించి ప్రకటించిన కిలోవాట్స్ కు 50శాతం రాయితీ సౌకర్యం అందించనున్నట్టు ఏ ఏ నాగేశ్వరావు ప్రకటించారు. మండల స్థాయిలో విద్యుత్ వినియోగదారులంతా ఈ రాయితీని ఈ నెలాఖులోగా సద్వినియోగపర్చుకోవాలని కొయ్యూరు ఏ ఈ ప్రకటించారు.

## వేడుకగా యువనేత నర్తు శివాజీ జన్మదినం



అభిమానులు, వైసిపి నేతల సమక్షంలో జన్మదిన వేడుకలు

భారీ కటౌట్ ఏర్పాటు చేసిన అభిమానులు

**ఇచ్ఛాపురం జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** వైసిపి ఇచ్ఛాపురం నియోజకవర్గ యువ నాయకుడు , వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ నర్తు రామారావు తనయుడు నర్తు శివాజీ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. శివాజీ యువసేన ఆధ్వర్యంలో కవిటి మండలం కొత్త పుట్టుక గ్రామంలో నివాసం వద్ద వేడుకలు నిర్వహించారు. అభిమానుల సమక్షంలో జన్మదిన కేకును శివాజీ కట్ చేశారు. నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు శివాజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇచ్ఛాపురం గ్రామదేవత శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ఇచ్ఛాపురం మున్సిపల్ మండల నాయకుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అక్కడ నిర్వహించిన వేడుకలలో నర్తు శివాజీ పాల్గొన్నారు. మున్సిపల్, మండలం నేతలు శివాజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం సహాయనిది చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పత్తిపాటి.



**చిలకలూరిపేట జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన ఉప్పుటూరి లక్ష్మి నరసమ్మ కు ముందస్తు చికిత్స కోసం సీఎం సహాయనిధి నుండి 1.50 లక్షల రూపాయల ఎల్. వో.సి. నీ చిలకలూరిపేట, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల గురించి నిరంతరం ఆలోచించే ప్రభుత్వం అని, ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు,షేక్ కరీముల్లా,బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్, పఠాన్ సమద్ ఖాన్, కామినేని సాయిబాబా, తుపాకుల అప్పారావు, మద్దుమాల రవి, మురకొండ మల్లిబాబు, తదితరుల పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యప్రభ రాజా తనయుడు జన్మదిన వేడుకలు నియోజవర్గంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు



**జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ తనయుడు వరుపుల సాయి తర్సిత్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలలో టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో రాష్ట్ర టిఎన్ యు సి ఉపాధ్యక్షులు వెన్న ఈశ్వరుడు ( శివ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు తమ నాయకుల వారసుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని స్థానిక నాయకులు తెలిపారు

## శాస్త్రోక్తంగా జగన్నాధుని నేత్రోత్సవం

– దర్శనానికి బారులు తీరిన భక్తులు



**ఇచ్ఛాపురం జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ జగన్నాథ స్వామి వారి నేత్రోత్సవ వేడుకలు, ప్రత్యేక పూజలు బుధవారం వైభవంగా జరిగాయి. గత 15 రోజులుగా స్వామివారి దర్శన భాగ్యానికి నోచుకొని భక్తులు సుదర్శన, సుభద్ర, బలభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి వారిని కనులారా దర్శించి తరించారు. పట్టణంలోని శ్రీ పెద్ద జగన్నాథ స్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం విశేష హెూమాలు , పూర్ణాహుతి, కళావాహన , తదితర వైదిక కార్యక్రమాలను అర్చకులు ఎస్.పద్మకుమార్ ఆచార్యులు, పి.రామతేజ ఆచార్యులు, ఎస్.కె. ఎన్. మూర్తి, ఎస్.రామకృష్ణాచార్యులు జరిపించారు. దిష్టి కుంభ దర్శనం, గోదర్శనం అనంతరం భక్తులకి దర్శనం కల్పించారు. తొలుత అద్దంలో స్వామివారిని వీక్షించి, అనంతరం నేరుగా దర్శించుకొని తన్మయక్తులాయరు. ఈ సందర్భంగా సామూహిక సహస్రనామ అర్చన,అలంకరణ, హారతి, మంత్రపుష్పాలు జరిపారు. మహిళలు శ్రీ లక్ష్మీ, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేశారు .15 రోజులు తరువాత స్వామివారికి నివేదించిన అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ బెండి రామారావు, సేవాభక్తులు కాళ్ళ శ్రీనివాసరావు, వల్లంపాటి నారాయణ మూర్తి, ప్రకాష్ సాహు, కొదరమకోటి, చిన్నారి మధు, వెంకటేష్, వల్లంపాటి శ్రీరామ్, పొట్ట వెంకటేష్ , ఉల్లిరాజు, పునా రమేష్ , కిల్లంశెట్టి హరికుమార్ అనిల్ కుమార్ పాల్గొని సేవలందించారు .

## ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు చేయాలి జిల్లా కలెక్టర్

భీమ్‌గల్ మున్సిపల్ పరిధిలో కార్యక్రమాల అమలు పై సమీక్ష... జరిపిన జిల్లా కలెక్టర్

లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం...

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, బ్లాక్ ప్లాంటేషన్ పరిశీలన...





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిపిన జిల్లా కలెక్టర్ వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన భీమ్‌గల్ మున్సిపాలిటీని సందర్శించారు.పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు,వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, మంజూరీ ప్రక్రియలలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకునేందుకు అనేక మంది ఆసక్తి చూపుతు నృప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను అందించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు మున్సిపాలిటీల పరిధిలో కూడా ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని, మంజూరీలు తెలుపబడిన వారందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని, అవసరమైతే ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద లక్ష రూపాయల వరకు రుణం అందించేలా చొరవ చూపాలని అన్నారు.తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని,నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా,600 చదరపు అడుగులకు మించకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని,ప్రభుత్వం తరఫున అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు ఉచితంగా ఇసుక సరఫరా వంటి తోడ్పాటును అందించాలని సూచించారు. భారీ వర్షాలు కురిస్తే నిర్మాణ పనులకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, బేస్మెంట్ లెవెల్ వరకు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసేలా చొరవ చూపాలని అన్నారు. ఆయా దశల ఇళ్ల నిర్మాణాలను అనుగుణంగా లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాను తదుపరి సమీక్ష జరిపే సమయానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పూర్తి స్థాయిలో పురోగతి కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న మన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో,వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని,అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, భీంగల్ పట్టణంలోని బోయిగల్లి, బాపూజీనగర్ లలో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం మొక్కలు నాటిన బ్లాక్ ప్లాంటేషన్ ను తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి.





**బెల్లంపల్లి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అన్ని విభాగాలు ప్రభుత్వ ప్రైవేటు రంగాల కార్మికులు, ముఖ్యంగా సింగరేణి గని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని, సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిస్తున్నది.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం,దేశంలో పేరుగాంచిన ప్రభుత్వ రంగ సంస్థలను నవరత్నా,మినీ రత్న బిరుదులతో ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన పరిశ్రమలను కార్పొరేట్ రంగానికి అమ్మివేసింది. ప్రైవేటీకరణకు ఆటంకంగా ఉన్న, కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కార్పొరేట్ల కనుకూలంగా మార్చి నాలుగు లేబర్ కోడులుగా కుదించి,స్వదేశీ,విదేశీ బడా కార్పొరేట్ కంపెనీల జేబులు నింపడానికి ఈరోజు దేశంలో కార్మికులకు ఉద్యోగ భద్రత ఉపాధి అవకాశాలు లేకుండా చేసే పరిస్థితికి దిగజార్చింది.కార్పొరేట్లకు లాభాలు తీసుకొచ్చి పెట్టే పరిశ్రమలుగా మార్చివేసింది.దేశభక్తి ముసుగులో దేశ సంపదను లూటీ చేసే దళారి బూర్జువా వర్గాలకు సేవ చేస్తున్నది.ఇటువంటి పరిస్థితులలో తాము పోరాడి సాధించుకున్న చట్టాలతో పాటు తమ దేశ పారిశ్రామిక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన దేశ కార్మిక వర్గంపై ఉన్నది ఇప్పటికే అనేక దేశవ్యాప్త సమ్మెలు జరిగినప్పటికీ చెవిటి వాడి ముందు శంఖముదినట్టుగా,దేశ సర్వతో ముఖాభివృద్ధి స్వసంత్రతను కాపాడుకోవడం వదిలి దళారీలతో మి లాకాతయి దేశాన్ని దోచిపెడుతున్నది కార్మిక వ్యతిరేక ఈ నల్ల చట్టాలను వెనక్కి కొట్టడానికి కార్మిక వర్గం ముందున్న పదునైన ఆయుధం సమ్మె ఒక్కటే సమ్మె కార్మికుల జన్మ హక్కు ఈ హక్కు ద్వారా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల ను తరిమికొడదాం.జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని అన్ని సెక్షన్ల కార్మిక వర్గానికి ముఖ్యంగా సింగరేణి గని కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిస్తున్నది.ఈ కార్యక్రమంలో ఎండివోజి ఆర్,హెచ్ఎంఎస్ టీ.మణి రాంసింగ్, టీఎన్టీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.చాంద్ పాషా,ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.మహేందర్, ఎస్జికెఎస్ రాష్ట్ర కన్వీనర్ ఎం.పోచమల్లు,జి. వెంకటస్వామి, మల్లేష్,దుర్గయ్య,ఏఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రాజన్న,టీ ఎస్ యూఎస్ గౌరవ అధ్యక్షులు జి శంకర్, టీయూసీఐ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు...

## అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిది జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిన్న కొడపగల్ సెక్టార్ పరిధిలోనీ కారేగాం అంగన్వాడి కేంద్రానికి ఎర్ర లలిత-విజయ్ కుమార్ వారి కూతురు కృపానిది పుట్టినరోజు సందర్భంగా సెంటరుకు సీలింగ్ ఫ్యాన్ అందించడం జరిగిందాని అంగన్వాడీ టీచర్ అనురాధ తెలిపారు.వారి కుమారుడు విక్టర్ అంబేద్కర్ ను అంగన్వాడి సెంటర్లో పేరు నమోదు చేయడం జరిగింది అన్నారు.అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ సహకారం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం అంగన్వాడీ టీచర్ అనురాధ మాట్లాడుతూ...అంగన్వాడీ కేంద్రానికి ప్రభుత్వ సహకారంతో పాటు, దాతల సహకారం ఉండాలి అన్నారు. అంగన్వాడీ సెంటర్లకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఇంకా ఎవరు అయిన దాతలు ముందుకు రావాలి అని కోరారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ దుర్గయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## పాత వీక్లీ మార్కెట్ భవనాన్ని పరిశీలించిన ఆగ్రో చైర్మన్ కాసుల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ టౌన్ పాత వీక్లీ మార్కెట్ భవనాన్ని పరిశీలించి అవసరాలకు నిమిత్తం దీని ఉపయోగించుకోవాలి నిడ్రైనేజీలో చెత్త చెదారం వేయకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సూచించరు. పట్టణంలోని వార్డులో విస్తృతంగా పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వర్షాకాలం వచ్చిందంటే డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి నీరు నిలిచిపోయి దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయకుండా ముఖ్యంగా ప్లాస్టిక్ ,మున్సిపల్ చెత్త వాహనంలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాలేఖ్, ఎజాజ్, షాహేబ్ ,బాబా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ నూతన ముదిరాజ్ సంఘం ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని క్రీడా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఆదివారం మైసమ్మ పండగ జరుపుటకు సంఘ సభ్యులు నిర్ణయించడం జరిగింది. నూతన పాలకవర్గానికి సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా కంకణాల చంద్రం, సెక్రటరీ ఉపాధ్యక్షులు గా కనుకంటి హరీష్ చిన్న, సలహాదారులు సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇచ్చిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫోన్ ట్యాంపరింగ్ పై వాంగ్మూలం ఇచ్చారు. బుధవారం లీగల్ టీంతో కలిసి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయంకు మధ్యాహ్నం హాజరై సుమారు రెండు గంటల పాటు వాంగ్మూలం ఇచ్చారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఏసీపీ, సిట్ అధికారులు 2023 ఎన్నికల సమయంలో జరిగిన ఘటనల గురించి అడిగి తెల్సుకున్నారు. నాలుగు రోజుల క్రితం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ రావడం, నోటీసులు రావడంతో ఈ రోజు హాజరై వివరాలు అందించినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తనతో పాటు పిఎ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు కే అరవింద్ కుమార్ లు హాజరయ్యమన్నారు. ఫోన్ ట్యాపింగ్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో తన ఇంటిపైకి డిఎస్పి ఆధ్వర్యంలో తరుచు తనిఖీలు, దాడులు చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరడంతో తనపై ఫోన్ ట్యాపరింగ్ చేశారని, తన అనుచరులపై ఫోన్ ట్యాప్ చేయడంపై మండి పడ్డారు. వ్యక్తిగత ప్రయివసి దెబ్బతీసే విధంగా ఫోన్ త్యాపరింగ్ చేయడం సరికాదన్నారు.

## హెల్త్ సూపర్వైజర్ సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో సీజనల్ వ్యాధుల గురించి హెల్త్ సూపర్వైజర్ ఎస్తేర్ %ఎ%.హరిప్రియ. మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్, %చీ%.శ్రీలత %నాఅవి, జూ%.బాలలక్ష్మి %నాఅవి , ఓజూస్త్రం% అంక్సాపూర్ గ్రామ హై స్కూల్ లో విద్యార్థులకి సీజనల్ వ్యాధుల పైన .. అవగాహన సదస్సు పెట్టడం జరిగింది పరిసరాల పరిశుభ్రత గురించి . హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి విద్యార్థులకి అవగాహన కల్పించారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగీ మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, మహిళలని సూచన ఇచ్చారు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ఆహార%శీ% పట్ల జాగ్రత్త వంట గదిలో శుభ్రం చేసుకుని వంట చేయాలని చెప్పారు వర్షాకాలంలో వంట చేసిన వస్తువుల పైన ఈగలు రాకుండా శుభ్రమైన బట్ట కప్పయాలని చెప్పారు ఆహారం పట్ల జాగ్రత్త వహించాలని తెలియజేశారు వైద్య అధికారులు ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ శ్రీ లక్ష్మీ మేడం గారు మరియు ఆశ %షశీతీనవతీ% వర్కర్ గ్రామ మహిళలు విద్యార్థులు గ్రామ పెద్దలు వీడీసీ సభ్యులు ఈ కార్యకర్తలు పాల్గొన్నారు....

# ఎవరైనా,ఏ వృత్తి వారు అయిన కష్టం తో కాకుండా ఇష్టం తో చెయ్యాలి

లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** లోహంతో తయారైన యంత్రా నికి పని చెప్పకుండా కొంతకా లం పక్కన పెడితే తుప్పు పట్టి పనికిరాకుండాపోతుంది.మనిషి కూడా అంతే. అతడు పుట్టిందే పనికోసం. అంతేగానీ ఏమీ చేయకుండా ఊరికే ఉండి చెడిపోవటానికి కాదు. కర్మఫలమే అతడి భావి జీవితాన్ని నిర్ణయిస్తుంది.ఒక జీవి మనుగడకోసం చేసే పోరాటంలో కదలడం అనే ప్రక్రియ ప్రాథమికమైంది, ప్రధానమైంది. కదలికా ఒక రకంగా పనే. ఈ కదలికవల్లే జీవ పరిణామానికి అంకు రారోపణ జరిగి సమస్త జీవకోటి ఆవిర్భవించి ఉంటుంది. ఒక పొట్టిమెడ జంతువుకు ఎప్పటిలాగే ఆకలివేసింది.అందుబాటులోనున్న కొమ్మల ఆకులన్నీ అయిపోయాయి. ఆకులు ఉన్న కొమ్మలేమో అందనంత ఎత్తులోఉన్నాయి.అయినాసరే వాటినీ అందు కోవడానికి తన పొట్టిమెడను సాచడానికి ప్రయత్నించింది. అలా జరిగిన సుదీర్ఘ ప్రయాణంలో ఒకనాడు అంతెత్తు కొమ్మ అందింది, ఆకలి తీరింది. తీరాచూస్తే అది పొడవాటి మెడతో పెద్ద కాళ్లతో జిరాఫీగా రూపాంతరం చెందిం ది.ప్రారంభించిన'పని'విరమించకుండా సాగినందుకుజరిగిందిఏంఒకకొత్తరకంజా తిఆవిర్భవించింది. వెలుగులు పంచడానికి సూర్యుడు తప్ప మరొకటి ఉంటుందని ఊహించామా? లేదు.కానీ, థామస్ అల్వా ఎడిసన్ విద్యుత్ దీపం కనిపె ట్టాడు. చేపట్టిన 'పనిపట్ల'అపా ర నమ్మకం, ప్రేమ ఉన్నపుడు ఆశ్చర్యపరిచే ఆవిష్కరణలు చోటుచేసుకుంటాయి.అసాధ్యమనుకున్న విసుసాధ్యమవుతాయి.ఎవరిలో ఏ మంచి దాగి ఉందో



తెలియదు.అదిబయట కు వచ్చి లోక కల్యాణానికి ఉపయోగపడాలి. ప్రతి మనిషి ఈ లోకానికి ఏదో ఒక మంచి చేసి నిష్క్ర మించాలి. అందు కతడు చెయ్యాల్సిందల్లా పని మొదలు పెట్టడమే. 'భయపడి పని మొదలు పెట్టనివాడు అధముడు. మధ్యలో వదిలే సేవాడు మధ్యముడు.రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్లి ఫలితం పొందేవాడు ధీరుడు, ఉత్తముడు' అన్నాడు భర్తృ హరి. బతుకుతెరువు కోసం చేసేదివృత్తి.మానసికానందానికి చేసేది ప్రవృత్తి. వృత్తిని ప్రవృత్తిలా భావించి విధులు నిర్వహించేవారి జీవితం అత్యద్భుతం.పనిచేయనివాడు ఇంటికి దొంగ' అని సామెత. అలాంటి పనిదొంగలు దేవుడికి నచ్చరు. 'కార్యం పురుషకారే లక్ష్యం సంపద్యతే' అంటాడు చాణక్యుడు. అంటే మన వంతు ప్రయత్నం సరిగ్గా చేస్తేకార్యస్వరూపంస్పష్టమవుతుంది. అప్పుడు దాన్ని సాధించడం



సులువవుతుంది. పురుషకారమనువర్తతే దైవమ్' అన్నదీ చాణక్యుడి మాటే. ప్రయత్నించే పనిచేసే వాడి వెంటే దేవుడుఉంటాడని అర్థం. ఏ పని అన్నది ముఖ్యం కాదు.దాన్నిఎలాచేస్తున్నారన్నదే ప్రధానం. పని చేసేవారికి, స్వీకరించేవారికి మేలు కలగాలి. అందుకే రొట్టెను ఎంతో ప్రేమతో కాల్చితేగానీ తినేవారి ఆకలి తీరదన్నాడు ఖలీల్ జిబ్రాన్. భక్తితో, ప్రేమతో ఎరుకతో పనిచెయ్యడం వల్ల మనసు ఒకేచోట స్థిరంగా నిలు స్తుంది. అప్పుడు జీవితమే ధ్యానం అవుతుంది.

# జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ ఆదాయాన్ని పెంచాలి




పాత బకాయిలు వసూళ్లకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల కలెక్టరేట్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ ఆదాయాన్ని పెంచడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కమర్షియల్ ట్యాక్స్ శాఖ ఆధ్వర్యంలో.. జిల్లాలో జీఎస్టీ ఆదాయాన్ని పెంచడానికి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఆర్థిక వనరులను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని.. ఇందులో భాగంగా జిల్లాలో ఆదాయం పెంచడానికి సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 12,033 మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారన్నారు. జిల్లాలో ఏదైనా నూతన సంస్థ ఏర్పాటు చేస్తుంటే అందుకు తగిన సమాచారాన్ని అందజేయాలన్నారు. అలాగే జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని అందులో ఉన్న సిబ్బందికి ప్రొఫెషనల్ టాక్స్ లోకి వచ్చారా లేదా అనేది చూడాలన్నారు. ముఖ్యంగా వస్తువుల(గూడ్స్) కు సంబంధించి రూ.40 లక్షలు, కాంట్రాక్ట్ సర్వీసులకు సంబంధించి 20 లక్షల రూపాయలు దాటిన వారి వివరాలు తెలపాలన్నారు. జిల్లాలో పాత బకాయిలకు సంబంధించి పెండింగ్ ఉన్న వసూళ్లకు వెళ్లేటప్పుడు రెవెన్యూ, పోలీసు శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం మైనింగ్ లీజులు ఉన్నాయని వారి నుండి అందుకు తగిన జీఎస్టీ పన్ను వసూలు చేసేలా చూడాలన్నారు. ఒక కాంట్రాక్ట్ కు సంబంధించి రూ.2.5లక్షలు దాటితే 1 శాతం సిజిఎస్టీ, 1 శాతం ఎస్జీఎస్టీ వసూలు చేయాలన్నారు. అదే విధంగా ప్రతి నెల 10వ తేదిలోపు జిఎస్టీ 7ఆర్ ను ఫైల్ చేయాలని లేని యెడల ప్రతి రోజు వంద రూపాయలు చొప్పున సంబంధిత డిడిఓ నుండి వసూలు చేయడం జరుగుతోందన్నారు. అంతకుముందు వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ ఎం.సుధాకర్ రావు, డిప్యూటీ కమీషనర్ పి.సురేష్ లు వాణిజ్య పన్నుల శాఖ విధి, విధానాలు, జిఎస్టీ నిర్వహణ, జిఎస్టీ ట్యాక్సేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల వాణిజ్య పన్నుల శాఖ 1 మరియు 2 సహాయ కమీషనర్లు లక్ష్మీనాయక్, సుజిత, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, మున్సిపల్ కమీషనర్లు, ఎల్డిఎం, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి సెట్కూరు సీఈఓ డా. కె.వేణుగోపాల్






**కర్నూలు రూరల్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు మరియు జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖలు డాక్టర్స్ కాలనీ లోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో సంవిధాన్ హత్య దివస్ ను పాటించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెట్కూరు కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వేణుగోపాల్, జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖ అధికారి శ్రీమతి విజయ గారు, రిటైర్డ్ అధ్యాపకులు రమేష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ ఎమర్జెన్సీ విధించడం అనే తప్పిదం కారణంగా శ్రీమతి ఇందిరాగాంధీ గారు తన ప్రాబల్యాన్ని కోల్పోవలసి వచ్చిందని తెలిపారు. సెట్కూరు సిఇఒ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి) 1975 జూన్ 25 నుండి అమలులోకి వచ్చి 1977 మార్చి 21న 1977 మార్చి 21 వరకు, అంటే 21 నెలల పాటు కొనసాగిందని తెలిపారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గారు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన జూన్ 25న సంవిధాన్ హత్య దివస్ గా జరుపుకోవాలని కేంద్రం ప్రభుత్వం గెజిట్ను విడుదల చేసి నదని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితి సమయంలో ఎన్నో బాధలు అనుభవించిన వారిని స్మరించుకునే ఉద్దేశంతో, రాజ్యాంగ దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడిన వారందరికీ నివాళులు అర్పించేందుకు మరియు ప్రజలకు భారత రాజ్యాంగ విశిష్టత తెలియపరిచే అవగాహనా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఎమెర్జెన్సీ వంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలందరూ ముఖ్యంగా యువత రాజ్యాంగము పట్ల అవహగాహన పెంచుకొని రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలని కోరారు. జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖ అధికారి శ్రీమతి విజయ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలలో చైతన్యం తేవడం కోసం సంవత్సర కాలం పాటు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఇందులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. ప్రధాన వక్త పదవీ విరమణ చేసిన అధ్యాపకులు శ్రీ రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఇప్పటికి మూడు సార్లు ఎమర్జెన్సీ విధించినప్పటికీ రెండు సార్లు యుద్ధాల కారణంగా విధిస్తే 1975 జూన్ 25 వ తేదీన శ్రీమతి ఇందిరాగాంధీ తెచ్చిన ఎమర్జెన్సీ చరిత్ర పుటలలో నిలిచిపోయిందని, కేవలం ఈ చర్య కారణంగా ఆ తరువాత వచ్చిన ఎన్నికలలో తీవ్ర పరాభవాన్ని మూట కట్టుకోవలసి వచ్చిందని, శక్తివంతమైన ప్రధానిగా పేర్గాంచిన శ్రీమతి ఇందిరాగాంధీ భారతదేశ చరిత్రలో లిఖించిన చీకటి అధ్యాయంగా ఎమర్జెన్సీ కాలం నిలిచి పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు మాదన్న, నాగరత్న, వెంకటస్వామి, నాగేశ్వరరావు రోషన్న, సోమశేఖర్, షాజిదబీ, సుజాత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ(టిబి) వ్యాధి లేని భారతదేశం కు కృషి చేయండి...



అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ శ్రీమతి ఆరాధన పట్నాయక్...



**కర్నూలు కలెక్టరేట్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** క్షయ (టిబి) వ్యాధి లేని భారతదేశము కొరకు కృషి చేయవలసిందిగా అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ శ్రీమతి ఆరాధన పట్నాయక్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లను కోరారు. బుధవారం సాయంకాలం శ్రీమతి ఆరాధన పట్నాయక్ అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ వారి ద్వారా ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి టిబి ముక్త్ భారత్ కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా టిబి వ్యాధిని గుర్తించడానికి గాను ప్రచార వ్యూహం జూన్ రెండో తారీకు నుండి మొదలైనదని దీనిని 100 రోజులపాటు కొనసాగించి నిర్వహించడం చేయాలని ,అందులో భాగంగా మొదటి దశలోనే టిబి ఉండొచ్చు అన్న అనుమానం వచ్చినవారికి వెంటనే సరైన మందులు అందజేయాలని , అలాగే పోర్టబుల్ ఎక్స్రే మిషన్ మరియు న్యూక్లి ఆసిడ్ అప్లికేషన్ టెస్ట్ ( నాట్ ) ద్వారా పరీక్షలు నిర్వహించి టిబి ని గుర్తించిన వెంటనే వారికి ఆరు నెలల పాటు మందులు మరియు మంచి పోషకాహారం నిక్షయ పోషణ యోజన ద్వారా అందజేయాలని కోరారు. టిబి వ్యాధి ముందస్తు గుర్తింపుకొరకు ప్రజలను , స్వచ్ఛంద సంస్థలను విద్యార్థులను మరియు 23 ప్రభుత్వ విభాగాలను చైతన్యపరిచి మైనింగ్ ప్రాంతాలు, పట్టణ మురికివాడలు, గిరిజన ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు మొదలైన వాటిపై దృష్టి పెట్టి వ్యాధి ఉన్న వ్యక్తులను గుర్తించాలని వారి వల్ల ఇతరులకు వ్యాధి సోకకుండా వారికి పరిశు భ్రత పై అవగాహన కల్పించి వారు ఎల్లప్పుడూ మాస్క్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచి పోషక ఆహారం నిశ్చయ పోషణ యోజన ద్వారా అందించే చర్యలు మరియు మందులు అందించే చర్యలు తీసుకోవాలని కోరారు. టిబి తో పాటు మధుమేహం,లివర్ ,కిడ్నీ వ్యాధి, హెచ్ఐవి మరియు ఏ ఇతర వ్యాధితో బాధపడుతున్న వారిని ఆసుపత్రిలో చేర్పించి వారికి ప్రత్యేకమైన చికిత్స అందజేయాలని తెలియజేశారు. జిల్లా స్థాయి కాల్ సెంటర్ ద్వారా చికిత్స పూర్తయిన తర్వాత 2 సంవత్సరాల పాటు టిబి చరిత్ర ఉన్న వారందరినీ ఫాలో-అప్ చేయాలని కోరారు. టిబి వ్యాధి మరణాలను తగ్గించడానికి పోషకాహారము మరియు మందులు అందించి వ్యాధి నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లాలో ఉన్న దాదాపు 2500 మంది టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ మరియు సరియైన మందులు అందజేసే చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ శాంతికళ ను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీర పాండ్యన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి సర్టిఫికెట్ మరియు ప్రజా ప్రతినిధులతో సన్మాన కార్యక్రమాలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు చేశారు.

## ముత్యంపేటలో తాగునీటి పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామపంచాయతీ లో తాగునీటి పైపులు చెడిపోయినందున దాని మరమ్మతులు బుధవారం చేశారు. ఈ విషయమై ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సందర్శించి వర్షాకాలం ను దృష్టి లో పెట్టుకొని పైప్ లైన్లు ఎక్కడ లీకేజీ కాకుండా తాగునీటి కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఆదేశించడం జరిగింది. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాలు, అక్రమ రవాణాపై ర్యాలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా జూన్ 26 వ తేదీన భారీ ర్యాలీగా జరుపుకోవడం జరుగుతుందనీ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ లో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రేపు 26 వ తేదీ ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చ్ నుండి కళాభారతి వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల ,ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ విమానం.. టికెట్ ధర చాలా తక్కువే..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** విమానయాన రంగ చరిత్రలోనే సరికొత్త అధ్యాయం లిఖించబడింది. ప్రపంచంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ విమానం గాల్లోకి ఎగిరింది. ఇందులో భాగంగానే నలుగురు ప్రయాణికులతో విజయవంతంగా ప్రయాణం చేసింది. ఈ ఎలక్ట్రిక్ విమానం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. చాలా తక్కువ ధరకే ప్రయాణికులకు సేవలు అందించనుంది. ఇందులో మరో విశేషం ఏంటంటే కొంత దూరాన్ని ప్రయాణించేందుకు హెలికాప్టర్‌కు అయ్యే ఇంధనం ఖర్చు కంటే తక్కువలోనే ఈ ఎలక్ట్రిక్ విమానం ప్రయాణించింది. విమానంలో ప్రయాణించాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఆ టికెట్ ధరలు చూస్తేనే కళ్లు గిర్రున తిరిగిపోతాయి. విమానం ఎక్కడం అనేది సామాన్యులకు ఎప్పటికీ ఒక కల. ఎప్పటికైనా విమానం ఎక్కాలనే కోరికతో చాలా మంది ఎదురుచూస్తూ ఉంటారు. అప్పుడప్పుడూ ఎయిర్‌లైన్ సంస్థలు ఆఫర్లు ప్రకటించి.. తక్కువ ధరకే విమాన టికెట్ అందిస్తే.. కొందరు కొనుగోలు చేసి.. విమానం ఎక్కి ఆకాశంలో విహరిస్తూ ఉంటారు. కానీ చాలా మంది మాత్రం తాము కూడా విమాన ప్రయాణం చేయాలనే వేచి చూస్తారు. ఇక విమాన టికెట్ల ధరలు అంత ఎక్కువగా ఉండటానికి కారణం.. దాని ఇంధనం, మెయింటెనెన్స్‌కు భారీగా ఖర్చు కావడమే. ఇక ప్రస్తుతం వాహనాల రంగంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. స్కూటీ, బైక్ దగ్గరి నుంచి.. ట్రక్కులు, బస్సులు, రైళ్ల వరకు అన్ని వాహనాలు రోజురోజుకూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రపంచంలోనే తొలి ఎలక్ట్రిక్ విమానం అందుబాటులోకి వచ్చి.. ఎయిర్‌లైన్ చరిత్రలోనే సరికొత్త ట్రెండ్‌కు తెరలేపింది.

## డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా పనిచేయాలి

ఈనెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో అవగాహన ర్యాలీ

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల టౌన్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడంలో అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో ప్రజలందరిలో చైతన్యం తీసుకువచ్చేలా అవగాహన ర్యాలీ నిర్వహించాలన్నారు. స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ నుంచి సంజీవనగర్ గేటు వరకు వెళ్లి తిరిగి ఎస్పిజి గ్రౌండ్ వద్దకు ర్యాలీ చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ర్యాలీ అనంతరం పాల్గొన్న వారందరితో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ, పోలీస్ శాఖ, ఎక్సైజ్, వైద్యారోగ్య, ఐసిడిఎస్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కమిషనర్లు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొంటారన్నారు. అలాగే జిల్లా లోని డివిజన్ మరియు మున్సిపాలిటీలలో కూడా అవగాహన ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఈ ర్యాలీ విజయవంతానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు కలెక్టర్ పేర్కొన్నారు.

## డ్రైనేజీ కాలువలు నిర్మించండి

నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడుకు వినతి



**కర్నూలు కార్పొరేషన్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** 27వ వార్డు ఆదిత్య నగర్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడుకు స్థానికులు విన్నవించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. తమ ఇంటి ఎదురుగా ఖాళీ స్థలాలు ఉన్నాయని, వర్షం కురిసినప్పుడు అక్కడ వర్షపునీరు చేరి దోమలు ప్రబలుతున్నాయని వాపోయారు. అలాగే ఖాళీ స్థలాల్లో పిచ్చిముక్కలు పెరిగి పాములు, తేలు తిరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే తమ కాలనీలో పిచ్చి మొక్కలు తొలగించి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు రాఘవేంద్ర, యాకూబ్ హుస్సేన్, కృష్ణ, మేనేజర్‌ను తదితరులు కోరారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఐపిఆర్ఓ



**నంద్యాల ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి(డిఐపిఆర్ఓ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం బుధవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన డిఐపిఆర్ఓకు కలెక్టరు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తూ సమాచార శాఖ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

అఖండ భూమి

గురువారం 26-06-2025

# అక్రమ భూమార్పిడిపై అధికారుల విచారణ

## గ్రామస్తుల విచారణ మేరకు చర్యలు తీసుకుంటాం.. తాసిల్దార్







**వెల్దుర్తి / కర్నూలు రూరల్ జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో మంగళవారం, బుధవారం రెండు రోజులుగా కంప్యూటర్ రమణ భూ మార్పిడి పైజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు గ్రామ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులను, ప్రజలను విచారించడం జరిగింది. గ్రామంలో రైతులు ప్రజలు చెప్పిన మేరకు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ చంద్రశేఖర వర్మ పేర్కొన్నారు. ఇందులో భాగంగా 783, 805 సర్వేనెంబర్లలో గ్రామానికి చెందిన హరిజన పెద్ద మౌలాలి పొలం 2 .00 ఎకరాలు, మాదిగ వెంకటేశ్వర్లు పొలం 1.29 సెంట్లు, బంగారి గాళ్ళ చిన్న వెంకటస్వామి పొలం 3.79 సెంట్లు, భూ అక్రమణ చేయడం జరిగిందని అధికారుల విచారణలో బట్టబయలు అయింది. అదేవిధంగా మా పొలాలు 2014 నుండి ఆన్లైన్ పొలం ఎక్కడ ఇవ్వకుండా అడ్డుపడుతున్నట్లు రైతులు తెలిపారు. ఆన్లైన్ ఎక్కించుకున్న పొలం ద్వారా బ్యాంకు లోన్లు తీసుకోవడం జరిగిందని రైతులు తెలిపారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 88 ఎకరాలు భూ అక్రమణ చేసి రికార్డుల ఆధారంగా ఫ్రాడ్ జరిగిందని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేయడంతో పాటు సబ్ జైల్ కు వెళ్లడం జరిగిందని విచారణలో తేలింది. స్థానిక వెల్దుర్తి మండల తాసిల్దార్ మేము తెలిపిన వాంగ్మూల నమూనా జిల్లా కలెక్టర్ కి తెలిపి మాకు న్యాయం చేయవలసిందిగా గ్రామ రైతులు ప్రజలు తెలిపారు.

# అబ్దుల్ కలాం జాతీయ అవార్డు









**వెల్దుర్తి / కర్నూలు జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** వరల్డ్ ఛారిటీ ట్రస్ట్ ఢిల్లీ సంస్థ శ్రీ ఖాజా బేగ్ కి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు బుధవారం ప్రదానం చేసారు. ఈ సందర్భంగా విద్య రంగంలో మరియు సామాజిక సేవా కార్యమాల్లోనూ చురుకుగా పాల్గొని 97 సార్లు రక్తదాన చేసినందుకు,ఈ అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డు ప్రదానం చేసినందుకు వరల్డ్ ఛారిటీ ట్రస్ట్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ అవార్డు స్ఫూర్తి తో మరెన్నో సేవాకార్యక్రమాలు చేపడతానని అవార్డు గ్రహీత తెలియ చేసారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు కుటుంబ సభ్యులు మరియు మిత్రులు శుభాకాంక్షలు తెలియచేసారు.

# జిల్లాలో అర్హత కలిగిన 6 బాలల సంరక్షణ సంస్థల నిర్వహణకు సిఫార్సులు


## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






**కర్నూలు ప్రతినిధి జూన్ 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో అర్హత కలిగిన 6 బాలల సంరక్షణ సంస్థలను నిర్వహించేందుకు సిఫార్సు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అనుమతులు జారీ చేశారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బాలల సంరక్షణ సంస్థల జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ చట్టం 2015 ప్రకారం అర్హత కలిగిన బాలల సంరక్షణ సంస్థల కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేసి సిఫార్సులు చేయడం జరుగుతుందన్నారు..ఆ మేరకు జిల్లాలో ప్రభుత్వం, ఎన్జీఓ ల ద్వారా నడిపిస్తున్న 9 బాలల సంరక్షణ సంస్థలు దరఖాస్తు చేసుకోగా, నిర్దేశించిన ప్రమాణాల మేరకు వాటిలో ఉన్న వసతులను పరిశీలించడం జరిగిందన్నారు.. ఇందులో 6 సంస్థలు అర్హత కలిగినవిగా సిఫార్సు చేశామని కలెక్టర్ తెలిపారు. జువెనైల్ అబ్జర్వేషన్ హోమ్, శిశు గృహాల నిర్వహణ గురించి కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని అడిగి తెలుసుకున్నారు.. పిల్లలకు ఇబ్బంది కలగకుండా బాలల సంరక్షణ సంస్థలను సక్రమంగా నడపాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, జువెనైల్ శాఖ జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ దివాకర్, ఐసిడిఎస్ పిడి నిర్మల, %జఔజ% చైర్మన్ జుబేదా బేగం, డిసిపిఓ శారద, , జువెనైల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ సునీత, అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ బాషా, తదితరులు పాల్గొన్నారు..

# వాహనదారులకు గుడ్‌న్యూస్.. దేశంలో కొత్త ఫాస్ట్‌ట్యాగ్ రూల్స్.. కేవలం రూ.15కే టోల్ ఛార్జ్!




ఈ ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చౌరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.. దేశంలోని వాహనదారులకు శుభవార్త ఉంది. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నిన్న జూన్ 18న ఒక పెద్ద ప్రకటన చేశారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రారంభం గురించి తెలియజేశారు. ఈ కొత్త పాస్ ప్రవేశపెట్టడం వల్ల ప్రైవేట్ వాహనదారులకు చాలా డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ పాస్ ద్వారా, డ్రైవర్లు కేవలం రూ. 15కే టోల్ ప్లాజాను దాటగలరని, ఇది ప్రస్తుత ఖర్చు కంటే చాలా తక్కువ అని గడ్కరీ అన్నారు.

**రూ.15 తో టోల్ ప్లాజా ఛార్జ్**

వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రయోజనాలను వివరిస్తూ, నితిన్ గడ్కరీ ఈ పాస్ ధర రూ.3000గా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో వాహనదారులు 200 ప్రయాణాలు చేయవచ్చని చెప్పారు. ఇక్కడ 'ఒక ప్రయాణం' అంటే ఒక టోల్ ప్లాజాను దాటడం. ఈ లెక్క ప్రకారం.. రూ.3000కి 200 టోల్‌లను దాటడం అంటే టోల్‌కు కేవలం రూ.15 మాత్రమే ఖర్చవుతుందని అన్నారు. సాధారణంగా, మీరు ఏదైనా టోల్ ప్లాజా గుండా ఒకసారి వెళ్ళడానికి సగటున రూ.50 చెల్లిస్తే, 200 టోల్ ప్లాజాలను దాటడానికి మీరు మొత్తం రూ.10,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వార్షిక పాస్‌ని ఉపయోగించడం ద్వారా మీరు నేరుగా రూ.7000 వరకు ఆదా చేయవచ్చు.

**కొత్త వార్షిక పాస్ ప్రయోజనాలు:** కొత్త వార్షిక పాస్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న ను తరచుగా రీఛార్జ్ చేసుకోవాలి. అయితే వార్షిక పాస్‌ను సంవత్సరానికి ఒకసారి మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. దాని చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత మీరు దానిని మళ్ళీ పునరుద్ధరించాలి. ఈ వార్షిక పాస్ జారీ చేసిన తర్వాత ప్రజలు టోల్ చెల్లించడానికి పొడవైన క్యూలలో నిలబడే ఇబ్బంది నుండి కూడా బయటపడతారు. ఇది చాలా సమయాన్ని ఆదా చేస్తుంది.ఈ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చౌరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.

# గుడ్‌న్యూస్.. ప్రపంచంలోనే అతి పొడవైన పైప్‌లైన్.. త్వరలోనే అందుబాటులోకి



ఇందులో ఇండియన్ ఆయిల్ 50 శాతం వాటాను కలిగి ఉండగా, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ 25-25 శాతం వాటాను కలిగి ఉన్నాయి. దీనివల్ల ఇంధన రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టును దాదాపు రూ.112 బిలియన్ల వ్యయంతో సిద్ధం చేస్తున్నారు. ఈ పైప్‌లైన్

ఇంధన సరఫరాలో వందలాది ట్రక్కులను ప్రపంచంలోనే అతి పొడవైన పైప్‌లైన్ భారతదేశంలో నిర్మిస్తున్నారు. అవును, దీనిని ఇండియన్ ఆయిల్, కలిపి నిర్మిస్తున్నాయి. దీని పొడవు 2800 కిలో మీటర్లు అని తెలిసింది. ఇకపోతే రూ. 112 బిలియన్ల వ్యయంతో ఈ భారీ పొడవైన గ్యాస్ పైప్‌లైన్‌ను నిర్మిస్తున్నారు. ఈ పైప్‌లైన్ గుజరాత్ లోని కాండ్లా నుండి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ వరకు విస్తరించి ఉంది. ఇది ఈ సంవత్సరం అందుబాటులోకి రానుందని భావిస్తున్నారు. ఇందులో ఇండియన్ ఆయిల్ 50 శాతం వాటాను కలిగి ఉండగా, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ 25-25 శాతం వాటాను కలిగి ఉన్నాయి. దీనివల్ల ఇంధన రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టును దాదాపు రూ.112 బిలియన్ల వ్యయంతో సిద్ధం చేస్తున్నారు. ఈ పైప్‌లైన్ ఇంధన సరఫరాలో వందలాది ట్రక్కులను భర్తీ చేస్తుంది. అందిన సమాచారం ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లోని 18 జిల్లాలు ప్రపంచంలోనే అతి పొడవైన %ట్రా+% పైప్‌లైన్ పథకం ద్వారా ప్రత్యక్షంగా ప్రయోజనం పొందుతాయి. ఈ గ్యాస్ పైప్‌లైన్ పథకం వల్ల ఉత్తరప్రదేశ్ మాత్రమే కాకుండా మధ్యప్రదేశ్, గుజరాత్ కూడా ప్రయోజనం పొందుతాయని సమాచారం. ఈ ప్రాజెక్టులో కొంత భాగం ఇప్పటికే ప్రారంభమైంది. ఈ నెట్‌వర్క్ ఏటా 8.3 మిలియన్ టన్నుల ని రవాణా చేయగలదు. 8.3 మిలియన్ల అంటే భారతదేశ మొత్తం డిమాండ్‌లో దాదాపు 25శాతం ఈ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయబడుతుంది.

# వాషింగ్ మెషీన్ సామర్థ్యం కేజీల అర్థం ఏంటి? దీనిని ఎలా లెక్కిస్తారు?

బట్టలు లోడ్ చేసేటప్పుడు యంత్రం సామర్థ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. మెషీన్ డ్రమ్‌ను మూడు భాగాలుగా నింపాలి. ఒక భాగం బట్టలు, ఒక భాగం గాలి, ఒక భాగం నీరు. అలాగే కరిగే డిటర్జెంట్ కోసం. ఇది బట్టలు బాగా.. ఎవరైనా 'వాషింగ్ మెషిన్' కొనాలంటే ముందుగా దాని సామర్థ్యంపై దృష్టి సారిస్తాము. అంటే ఎన్ని కిలోలు అని. ఇందులో 6.5 కిలోలు, 7 కిలోలు, 8 కిలోలు మొదలైనవి. కానీ చాలా మంది ఈ కిలో ఎంత బరువును సూచిస్తుందో తెలియక తికమక పడుతుంటారు. ఇది తడి బట్టల బరువునా లేదా పొడి బట్టల బరువునా? అలాగే అది మన రోజువారీ అవసరాలకు ఎలా సంబంధం కలిగి ఉంటుంది? దీన్ని వివరంగా అర్థం చేసుకుందాం. నిజానికి వాషింగ్ మెషీన్ సామర్థ్యం పొడి బట్టల బరువును సూచిస్తుంది. అంటే 7 కిలోల యంత్రం అంటే మీరు ఒకేసారి 7 కిలోల పొడి బట్టలను అందులో ఉతకవచ్చు. ఈ బరువు బట్టలు ఉతకడానికి ముందు తడిసిన తర్వాత లేదా నీటిని పీల్చుకున్న తర్వాత కాదు. ఉదాహరణకు 7 కిలోల వాషింగ్ మెషీన్‌లో మీరు 2 జీన్స్, 2-3 షర్టులు, కొన్ని లోదుస్తులు, ఒక టవల్‌ను సులభంగా ఉతకవచ్చు. అయితే ఈ సంఖ్య బట్టల ఫాబ్రిక్, డిజైన్‌పై కూడా ఆధారపడి ఉంటుంది. శీతాకాలపు భారీ బట్టలు త్వరగా బరువు పెరుగుతాయి. అయితే తేలికపాటి వేసవి బట్టలు ఎక్కువ బరువు కలిగి ఉంటాయి. యంత్రం సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం కొనుగోలు సమయంలోనే కాకుండా దాని సరైన





ఉపయోగంలో కూడా చాలా ముఖ్యం. ఒకేసారి ఎక్కువ బట్టలు ఉతకడం వల్ల సమయం, విద్యుత్ ఆదా అవుతుందని భావించి చాలా మంది యంత్రాన్ని ఓవర్‌లోడ్ చేస్తారు. కానీ వాస్తవం ఏమిటంటే ఇలా చేయడం వల్ల బట్టలు సరిగ్గా శుభ్రం కావు. కానీ యంత్రం మోటారు కూడా అధిక ఒత్తిడికి గురవుతుంది. దీని కారణంగా యంత్రం త్వరగా దెబ్బతింటుంది. మరోవైపు యంత్రాన్ని దాని సామర్థ్యం కంటే చాలా తక్కువగా నింపి ఉపయోగిస్తే, అది విద్యుత్, నీటిని వృధా చేస్తుంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో తులం ఎంతంటే..

బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, నాణ్యతపై శ్రద్ధ వహించడం ముఖ్యం. హాల్‌మార్క్‌ను తనిఖీ చేసిన తర్వాతే బంగారం కొనండి. హాల్‌మార్క్ చేసిన బంగారానికి ప్రభుత్వం హామీ ఇస్తుందని చెప్పవచ్చు. భారతదేశంలో హాల్‌మార్క్‌లను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్.. నేడు బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గాయి. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు, డాలర్ అస్థిరత వంటి ఇటీవలి ప్రపంచ మరియు భౌగోళిక రాజకీయ కారకాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలో హెచ్చుతగ్గుల ప్రభావం దేశీయ మార్కెట్‌లో కనిపిస్తోంది. జూన్ 24న దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 680 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92, 290 రూపాయల వద్ద ఉంది. ఇరాన్ ఫోర్డో అణు కేంద్రంపై అమెరికా వైమానిక దాడి చేసినప్పటికీ, సోమవారం అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర 0.27% తగ్గింది. భారతదేశంలోని మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో సోమవారం మధ్యాహ్నం బంగారం ధరలు దాదాపు స్థిరంగా ఉన్నాయి . ప్రారంభ వాణిజ్యంలో ఇది కేవలం 0.06% స్వల్ప క్షీణతతో ట్రేడవుతోంది.

అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రూపాయి బలహీనత భారతదేశంలో బంగారం ధరలకు మద్దతు ఇస్తోంది. ఈ ధరలు రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటుంది. జీఎస్టీ, ఇతర ఛార్జీలు కలిపి ధరలు మరింత పెరుగుతాయని గుర్తించుకోండి.

**ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:** ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 830 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,440 రూపాయలు ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 680 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,290 రూపాయల వద్ద కొనసాగుతోంది.

ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 680 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,290 రూపాయల వద్ద కొనసాగుతోంది.

ఇక వెండి ధర విషయానికొస్తే ఇది కూడా స్వల్పంగానే తగ్గుముఖం పట్టి ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 990 రూపాయల వద్ద ఉంది.



**బంగారం కొనేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు:** బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, నాణ్యతపై శ్రద్ధ వహించడం ముఖ్యం. హాల్‌మార్క్‌ను తనిఖీ చేసిన తర్వాతే బంగారం కొనండి. హాల్‌మార్క్ చేసిన బంగారానికి ప్రభుత్వం హామీ ఇస్తుందని చెప్పవచ్చు. భారతదేశంలో హాల్‌మార్క్‌లను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జారీ చేస్తుంది. వేర్వేరు క్యారెట్లు వేర్వేరు హాల్ మార్క్ సంఖ్యలను కలిగి ఉంటాయి. మీరు దాన్ని చూసి బంగారం కొనవచ్చు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559